తీన్మార్
తెలుగు దినపత్రిక

## రాహుకాలాన్ని రాహుల్ గెలుస్తారా?

కథఅడ్డం తిరిగిందనలేము కానీ, నల్లేరు మీద నడకలా నరేంద్రమోదీ నడిపిస్తున్న జాతీయ రాజకీయం మలుపు తిరిగింది. ఈ పరిణామం అధికార బిజెపి ఉద్దేశించిందా, లేక అనూహ్యంగానో తొందరపాటు తోనో సంభవించి తాను కూడా దిగ్భ్రాంతి చెందిందా, పర్యవసానాలకు ఏ పక్షం ఎంత మేరకు సిద్ధంగా ఉన్నది వంటి ప్రశ్నల మీద దేశమంతా చర్చ జరుగుతున్నది. ఈ మాత్రం వేడి ఈ మధ్యకాలంలో చూడలేదు. అధికార ప్రతిపక్షాలు ఇంతగా ముఖాముఖీ తలపడిన సన్నివేశం తొమ్మిదేళ్లలో ఎప్పుడు మాత్రం ఎదురయింది? ఇదంతా రాహుల్ గాంధీ వన్ మ్యాన్ షో తప్ప ఇందులో సంఘటిత ప్రతిఘటన ఎక్క డుంది అని అడిగేవాళ్లున్నారు. రాహుల్ వ్యక్తిత్వంలో, వ్యవహార సరళిలో ఇప్పుడు ఎంతో పరిపక్వతను చూడగలుగుతున్నాము. కానీ, అతడు ఒక కీలక, చారిత్రక సంక్షోభ సందర్భంలో సమర్థ నాయకుడిగా ప్రతిపక్షాన్ని నడిపించగలుగుతాడా అన్న సందేహానికి మాత్రం సంతృప్తికరమైన సమాధానం కార్యక్షేత్రంలో ఇంకా లభించవలసే ఉన్నది. కాకపోతే, ప్రస్తుత సందర్భం, అతని గురించిన సానుకూల వాగ్దానాన్ని అందిస్తున్నది. ఇతర పక్షాలన్నిటిని రాజకీయంగా బలహీనపరచి, దర్యాప్తు సంస్థల ద్వారా బాధించి, ఆ పైన చట్టసభలలో సైతం హేళన చేసి కేంద్రంలోని అధికారపార్టీ ఏకస్వామ్యపాలన నడిపిస్తు న్నదన్న విమర్శలు తెలిసినవే. ప్రతిపక్షాలకు ఉనికి మిగలలేదు, వారి మాటలు జనం దగ్గరకు వెళ్లే అవకాశాలు కూడా లేవు. తొమ్మిదేళ్ల కాలంలో హిందీ ఇంగ్లీషు భాషల మీడియా అత్యధికం ఏకపక్షంగానే వ్యవహరిస్తున్నాయి. రాహుల్ గాంధీ ఐదు నెలల పాటు సాగించిన భారత్ జోడోయాత్రకు కూడా మీడియా నుంచి లభించిన స్పందన అతి స్వల్పం. ఎంతగా అప్రధానం చేసినప్పటికీ, రాహుల్ యాత్రకు ప్రజాదరణ అమితంగా లభించడం, సమాచార ప్రసార సాధనాల పాక్షికతకు ఉన్న పరిమితులను తెలియజేసింది. ప్రజలతో మెలగిన తరువాత, సమకూరిన ఆత్మవిశ్వాసంతో, లోకజ్ఞానంతో రాహుల్ గాంధీ కేంబ్రిడ్జి యూనివర్సిటీతో సహా బ్రిటన్‌లో అనేక చోట్ల సంభాషించారు. భారతదేశంలోని పరిస్థితుల గురించి తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఆయన విదేశాలలో భారతదేశాన్ని అప్రదిష్టపాలు చేశా రని, జోక్యం చేసుకొమ్మని వారిని అడిగారని విమర్శలు వచ్చాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో రాహుల్ నుంచి అధికారపక్షం అందుకు క్షమాపణలు కోరింది. ఈ ఘట్టం రావడానికి ముందు అదానీ వివాదం వచ్చింది. అదానికి, ప్రధానికి ఉన్న సంబంధమేమిటని రాహుల్ లోకసభలో అడిగారు. ఒకనాడు అర్భకుడిగా, మేదకుడిగా ముద్రపడిన ఈ నాయకుడు ఇప్పుడు భారత రాజ్యానికి సంబంధించిన ఒక కీలక ప్రశ్న సంధించాడు. తామే ప్రతిపక్షమన్నరీతిలో అధికారపక్షం ఆ ప్రశ్నను అణగార్చివేసింది. ఆ ప్రశ్న వేసినవాడిని సభనుంచి వెలివేయడం తరువాతి ఘట్టమైంది. రాహుల్ చెప్పినట్టు ఆ ఒక్కప్రశ్నే, అతనిని బహిష్కృతుడిని చేసిందా? అదే కనుక అయితే, మాయలఫకీరు ప్రాణం ఆ ప్రశ్నలోనే ఉన్నదేమో? ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ రాజధానిలో పార్టీ కేంద్రకార్యాలయంలో సహచరులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆసక్తికరమైన ఆరోపణలు చేశారు. అభివృద్ధి, దృఢమైన పరిపాలన ఎజెండాను రాజ్యాంగ సంస్థల పునాది మీద ముందుకు తీసుకపోతుండగా, దాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. రాజ్యాంగ సంస్థలను అపఖ్యాతి పాలు చేస్తున్నారని, వాటిని కించపరుస్తున్నారని అన్నారు. రాజ్యాంగ సంస్థలంటే, ఆయన దృష్టిలో సిబిఐ, ఈడీ వంటివి కావు కదా అని అనుమానం కలిగింది. అవినీతిమీద, అవినీతిపరుల మీద విరుచుకుపడుతుంటే సహించలేని, దేశవిదేశీ శక్తులు కుట్రలకు పాల్పడుతున్నాయని ఆయన అన్నారు. సాంకేతికంగా ఈడీ సిబిఐ వంటివి రాజ్యాంగ సంస్థలు కావు. ప్రభుత్వ దర్యాప్తు ఏజెన్సీలు మాత్రమే. బహుశా, న్యాయవ్యవస్థను ఉద్దేశించి ఆయన ఆ మాట అని ఉంటారా? రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించిన సూరత్ కోర్టు గురించి అనేక వ్యాఖ్యలు వినిపిస్తున్నందున అని ఉంటారా? మీడియాతో పాటు సోషల్ మీడియాను కూడా విశృంఖలంగా వినియోగించుకునే వ్యవస్థలు ఏర్పాటు చేసుకున్న జాతీయ అధికారపక్షం, అందుబాటులో ఉన్న సకల రంగాలను, వ్యవస్థలను తన అధికార స్థిరీకరణకు వినియోగించుకుంటూ వచ్చింది. కేవలం దర్యాప్తు సంస్థలను ప్రయోగించడమే కాకుండా, న్యాయవ్యవస్థను కూడా పరోక్షంగా అదుపు చేస్తూ వచ్చిందన్న విమర్శలు ఉన్నాయి. గత తొమ్మిదేండ్ల కాలంలో రకరకాల స్థాయిలలో న్యాయస్థానాలు దేశంలో నెలకొని ఉన్న ప్రాబల్య వాతావరణానికి ఒదిగి ఉండే ప్రయత్నమే ఎక్కువగా చేసినట్టు చూస్తాము. చట్టాలు, న్యాయపద్ధతుల మార్గంలోనే ప్రత్యర్థులను ఇబ్బంది పెట్టడం ద్వారా అందుకు అభ్యంతరం చెప్పేవారికి నైతికత లేకుండా చేయవచ్చునన్నది అధికారపక్షం ఆలోచన. పరువునష్టం కేసులో రాహుల్ గాంధీకి శిక్ష, పార్లమెంటు సభ్యత్వానికి అనర్హత విషయంలో, చాలామంది అమాయకంగానూ, అతి తెలివిగానూ కూడా, అంతా చట్టప్రకారమే జరిగింది కదా అన్న వ్యాఖ్యలు చేస్తున్నారు. ఏదో ఎంపిక చేసిన సందర్భంలో కాక, చట్టం, న్యాయం అన్ని సందర్భాలలోనూ, అందరి విషయంలోనూ ఒకేవిధంగా వ్యవహరించాలి. అవమానపరిచే మాటలన్నందుకే ఒక నాయకుడికి రెండేళ్ల శిక్ష విధించే మాట అయితే, వారూ వీరూ అక్కరలేదు, సాక్షాత్తూ ఈ దేశ ప్రధానికే, అదే కారణానికి, అనేక శిక్షలు పడాలి. దేశం ఇప్పుడున్న స్థితి నుంచి బయటపడాలంటే, కేవలం ప్రతిపక్షాల ఐక్యత, పౌరసమాజం అప్రమత్తత మాత్రమే చాలవని, న్యాయవ్యవస్థ క్రియాశీలంగా మారడం కూడా ఆవశ్యకమని సూచనలు వస్తున్నాయి. రాహుల్ గాంధీకి ప్రజల నుంచి, ఇతర ప్రతిపక్షాల నుంచి ఇంతటి మద్దతు దొరకడాన్ని బిజెపి పెద్దలు ఎట్లా అర్థం చేసుకున్నారు? బిజెపి బాధితులందరూ ఒక గూటికి చేరడం తమకు రాజకీయంగా లాభం కలిగిస్తుందని అనుకుంటున్నారా? లేక, అనూహ్యమైన రీతిలో పరిణామాలు సాగడానికి అనవసరంగా తాము దోహదపడ్డామని పశ్చాత్తాపపడుతున్నారా? వారి అంతరంగాలేమిటో చెప్పలేము కానీ, నరేంద్రమోదీ మంగళవారం నాడు చేసిన ప్రసంగంలో ఒక చిన్న క్లూ ఉన్నది. అవినీతిపరులంతా కూడి తన మీద యుద్ధానికి వస్తున్నారని ఆయన పార్టీ శ్రేణులకు చెప్పుకున్నారు. "గట్టిగా పోరాడాలి" అని ఆయన పిలుపు కూడా ఇచ్చారు. ఈ గట్టి పోరు స్వరూప స్వభావాలెట్లా ఉంటాయో రాజకీయ రంగస్థలంలోనే చూడాలి. ఒకటి మాత్రం నిజం, బిజెపి తాను కొద్దిగా కూడా బలహీనపడాలనుకోవడం లేదు, పైగా, మునుపటి కంటె మరింత బలపడాలనుకుంటున్నది.

# కళ్యాణ లక్ష్మీ పేదలకు వరం

- పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా
- మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి
- పేదల సంక్షేమం కోసమే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు
- దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



దేవరకొండ, సెప్టెంబర్ 14(తీన్మార్ న్యూస్): కళ్యాణ లక్ష్మీ పేదలకు వరం అని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిండి మండలానికి చెందిన 60 మందికి రూ. 60లక్షలు కళ్యాణ లక్ష్మీ చెక్కులను, చీరలను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాల ద్వార అత్యధికంగా దేవరకొండ నియోజకవర్గ ప్రజలు ఎక్కువ లబ్ధిపొందడం జరుగుతుంది అని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సంక్షేమ పథకాల పితామహుడని ఆయన కొనియాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ ముఖ్య లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని అన్నారు. పేదల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని దీనిలో భాగంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని అన్నారు. సీఎం కేసీఆర్ పేదింటి ఆడబిడ్డలకు సొంత మేనమామగా, అన్నగా ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిళ్ల భారాన్ని తగ్గిస్తున్నారని ఆయన అన్నారు. ఆడబిడ్డ వివాహానికి ఆర్థికంగా ఆదుకొని ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని అన్నారు. ప్రతీ పేదింటి ఆడబిడ్డకు పెళ్లికానుకగా రూ. 1,00,116/- ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ సర్కార్ అని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన ఇలాంటి పథకాలు గతంలో ఏ ప్రభుత్వాలు కూడా అమలు చేయలేదని, కేవలం బిఆర్ఎస్ సర్కార్ మాత్రమే అమలు చేస్తున్నదని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవం, కేసీఆర్ కిట్ మొదలుకొని ఆడపిల్ల పెండ్లి చేసేవరకు ఇంట్లో పెద్దన్నగా ఎంతో మంది పేద కుటుంబాలకు అండగా కేసీఆర్ నిలిచారని అన్నారు. ఈ పథకాలతో రాష్ట్రవ్యాప్తంగా వేల కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత కేసీఆర్ కే దక్కుతున్నదని అన్నారు. కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకాలు అమల్లోకి వచ్చిన తర్వాత బాల్య వివాహాల సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందని అని అన్నారు. గర్భిణి స్త్రీలకు ప్రభుత్వం న్యూట్రీషన్లు కిట్లు పంపిణీ చేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్ రావు, రైతు బంధు అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్ రావు, కో-అప్షన్ సభ్యులు జంగిర్, గొడుగు వెంకటయ్య, ఇంఛార్జి తహశీల్దార్ చంద్రశేఖర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి నిర్వాధిక సమ్మె

- బీఎస్పీ సంపూర్ణ మద్దతు తెలిపిన జీ.లక్ష్మీనారాయణ





మక్తల్, సెప్టెంబరు 14(తీన్మార్ న్యూస్): అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మక్తల్ టౌన్ లో నాల్గవ రోజు నిర్వాదిక సమ్మెలో బీఎస్పీ నాయకులు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేసి మాట్లాడుతూ అంగన్వాడీలు తల్లి గర్భం దాల్చిన నుండి పుట్టిన శిశు ఐదు సంవత్సరాలు దాకా అంగన్వాడీలే పర్యవేక్షణలో ఉన్న ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలు గొంతెమ్మ కోరికలు కోరలేదు, అంగన్వాడీలపై నిర్బంధం పెంచిన, సమ్మెను విచ్చిన్నం చేయాలని చూసిన న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్న అంగన్వాడీలను ఏం చేయలేవు అని ఈ సందర్భంగా హెచ్చరించారు. సిఐటియు జిల్లా కో కన్వీనర్ గోవిందరాజు పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లకు, ఎల్పర్లకు, మినీ వర్కర్లకు కనీస వేతనం రూ. 26,000/- అమలు చేయాలి. అంగన్వాడీలను పర్మినెంట్ చేసి రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్కు పది లక్షలు, ఎల్పర్లకు యాభై వేలు ఇవ్వాలి, అంగన్వాడి ఉద్యోగులకు రిటర్మెంట్ వయసు 60 సంవత్సరాలు విధించాలి, అంగన్వాడి ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి, ఆరోగ్యలక్ష్మి మెనూ చార్జీలు గర్భిణీ బాలింతలకు 100 రూపాయలు పెంచాలి ప్రీ స్కూల్ పిల్లలకు 50 రూపాయలు పెంచాలి కేంద్రం పెంచినంటివేతనం వెంటనే విడుదల చేయాలి అంగన్వాడి ఉద్యోగులపై అధికారుల వేధింపులు తక్షణమే ఆపాలి, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం దాలుస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి జిల్లా నాయకులు నరసింహ, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ మంజుల, యశోద, డి.విజయలక్ష్మి, రాధిక, సుకన్య, సునీత, రామేశ్వరి, జయమ్మ, ముంతాజ్‌బేగం, అంబిక,కవిత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ దినోత్సవం




ఆలేరు, సెప్టెంబర్ 14(తీన్మార్ న్యూస్): జాతీయ హిందీ దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండలంలోని కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు హిందీ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, ఉపాధ్యాయులు సత్యవతి, రామచంద్రయ్య, లక్ష్మణ్, సైదా, ఇబ్రహీం, శ్రీధర్, స్వరూపా, రేష్మ, లింగయ్య, శకుంతల, బంగారయ్య, కరుణాకర్, హసీనా, తదితరులు ఉన్నారు.

## ఓటరు అవగాహణ ర్యాలీ




మక్తల్, సెప్టెంబరు 14(తీన్మార్ న్యూస్): మక్తల్ మండలంలోని కర్ని గ్రామంలో గురువారం గ్రామ పంచాయతి సిబ్బంది విద్యార్థులతో కలిసి ఓటరు అవగాహణ ర్యాలీ నిర్వహించారు. 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కుకొరకై దరఖాస్తు చేసుకోవాలని, కర్ని గ్రామంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అక్రమ్ మాట్లాడుతూ, ఈనెల 18 తారీకు వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. భారత రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కు ఒక ఆయుధమని అన్నారు. యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణయ్యా గౌడ్, గ్రామపంచాయతీ సెక్రటరీ రమేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## శక్తి ఫౌండేషన్ సభ్యుడు శ్రీకాంత్ రక్తదానం




మక్తల్, సెప్టెంబరు 14(తీన్మార్ న్యూస్): నారాయణపేట జిల్లా, బాసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన అనూష అనే మహిళకు రక్తం తక్కువగా ఉందని డాక్టర్లు తెలుపగా, అనుష కుటుంబ సభ్యులు శక్తి ఫౌండేషన్ ను ఆశ్రయించగా మక్తల్ నియోజకవర్గంలోని ఊట్కూర్ మండలానికి చెందిన శక్తి ఫౌండేషన్ సభ్యుడు శ్రీకాంత్ స్పందించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలకు శక్తి ఫౌండేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. శక్తి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు చేయడానికి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివ ప్రసాద్ రెడ్డి, చందాపూర్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ భాష దినోత్సవం



పెబ్బేరు. సెప్టెంబర్ 14(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలం రంగాపురం గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వేనాచారి ఆధ్వర్యంలో హిందీ ఉపాధ్యాయులు ఎంఎన్ విజయకుమార్ సారథ్యంలో ఘనంగా హిందీ దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగిందని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వేణాచారి తెలిపారు. ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు హిందీ భాషలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు హిందీ తెలుగు ఇంగ్లీష్ త్రిభాషా డిక్షనరీలను మరియు సులభంగా హిందీ నేర్చుకోవడం ఎలా అనే పుస్తకాలను ఉపాధ్యాయుల చేత విద్యార్థులకు అందజేయడం జరిగిందని తెలిపారు. హిందీ జాతీయ భాషగా నేడు ప్రపంచంలో అధిక సంఖ్యలో మాట్లాడే భాష కాబట్టి హిందీ సులభతరంగా మాట్లాడడానికి అర్థం చేసుకోవడానికి భావవ్యక్తీకరణకు ఉపయోగపడుతుందని, ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు త్రిభాషా సూత్రాన్ని తెలుగు మాతృభాషతోపాటు జాతీయ భాష హిందీ తప్పకుండా నేర్చుకోవాల్సిన ఆవశ్యకత నేడు ఎంతో ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, గోవర్ధన్ రెడ్డి, రాంప్రసాద్, నాగన్న, రాజశేఖర్ గౌడ్, వరలక్ష్మి, పిఈటి ఇందిరా, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులదే




- సాంఘిక సంక్షేమ కమిటీ చైర్మన్ అనురాధ

ఆలేరు, సెప్టెంబర్ 14(తీన్మార్ న్యూస్): విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంటుందని జిల్లా పరిషత్ సాంఘిక సంక్షేమ కమిటీ చైర్మన్ తోటకూరి అనురాధ అన్నారు. గురువారం ఆలేరు మండలంలోని గుండ్లగూడెంలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే సంక్షేమ పాఠశాలను ఆమె సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రమశిక్షణ, విద్య, ఆరోగ్యం ప్రధాన అంశాలపై పాఠశాల స్థాయిలో దృష్టి పెట్టాలన్నారు. అనంతరం పాఠశాలలో ఉన్న వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బీసీ వెల్ఫేర్ కమిటీ కన్వీనర్ వెంకటేశ్వర్ రెడ్డి తో కలిసి చైర్మన్ అనురాధ పాఠశాలకు కావలసిన వనరులను చేపట్టవలసిన సౌకర్యాలను గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్న, తదితర ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలి

- రవీంద్ర ఉత్తమ్ రావు దళ్వి



హన్మకొండ, సెప్టెంబర్ 14(తీన్మార్ న్యూస్): ఈ నెల 17వ తేదిన తుక్కుగూడలో తలపెట్టిన కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేయడాని కోసం నేడు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు వర్ధన్నపేట నియోజకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులూ పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసిసి అబ్జర్వర్ & వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తమ్ రావు దళ్వి హాజరైనారు. సెప్టెంబర్ 17వ తేదీన హైదరాబాద్ తుక్కుగూడలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా నిర్వహించే కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభను విజయవంతం చేయాలని, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తమ్ రావు దళ్వి తెలిపారు. విజయభేరి సభకు పెద్ద ఎత్తున నియోజకవర్గం నుండి జన సమీకరణ చేయాలని, తెలంగాణ ఇచ్చిన తర్వాత తొలిసారి ఈ నేల మీద అడుగిడుతున్న తెలంగాణ తల్లి శ్రీమతి సోనియా గాంధీ పెద్ద ఎత్తున స్వాగతం పలకాలని, ఈ సభతో మనం ఎన్నికల శంఖారావం పూరించి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షురాలు బండ్రు శోభారాణి, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు జన్ను సుధాకర్, పొరెడ్డి మహేందర్ రెడ్డి, తొట్ల రాజు యాదవ్, అజయ్, మహేష్ గౌడ్, శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగలపల్లి తిరుపతి, డివిజన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద మనస్సు చాటుకున్న నరసింహులగూడెం యువకులు

కూసుమంచి, సెప్టెంబర్ 14(తీన్మార్ న్యూస్): అసలుకే నిరుపేద కుటుంబం... రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి ఆ కుటుంబానిది కాలం కన్నెర్ర చేసింది ఆ ఇంటి యజమాని అనారోగ్యంతో మృతి చెందాడు. ఇప్పుడు ఆ కుటుంబానికి అండగా ఎవరు అనుకుంటున్న తరుణంలో ఆ గ్రామ యువకులు ఆ కుటుంబానికి అండగా నిలిచి పెద్ద మనస్సు చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే కూసుమంచి మండలం, నరసింహులగూడెం గ్రామానికి చెందిన చాపల లింగస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఆర్థికంగా చితికోపోయి ఉన్న కుటుంబం లింగస్వామీ మరణంతో రోడ్ మీద పడ్డారు. ఎటువంటి ఆస్తులు లేని ఆ కుటుంబ పరిస్థితిని చూసిన ఆ గ్రామ బస్టాండ్ సెంటర్ యువత అందరూ కలిసి రూ. 20000/- రూపాయలను జమ చేసి ఆ కుటుంబానికి అందించారు. యువకుల పెద్ద మనస్సుకు పలువురు



ప్రశంసిస్తున్నారు. వారిలో లింగేశ్వర్, ఉపేందర్, బోయిన శ్రీను, డెగల నాగేశ్వరరావు, హనుమంత్, లింగస్వామి, ప్రసాద్, నరేష్, వెంకటేశ్వర్లు, శ్రీను, దామోదర్, తదితర యువకులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను కోల్పోయిన జూకంటి మధుసూదన్ గౌడ్

**– కుటుంబానికి అండగా బిజెపి నాయకులు**

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 14(తీన్మార్ న్యూస్): తల్లిదండ్రులను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేద కుటుంబానికి బీజేపీ నాయకులు అండగా నిలిచారు. ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని సాహెబ్ గూడ గ్రామానికి చెందిన గతంలో జూకంటి మధుసూదన్ గౌడ్ అమ్మగారైన జూకంటి పెంటమ్మ చనిపోయారు. జూకంటి రమేష్ గౌడ్ ఇటీవల అనారోగ్య కారణాలవల్ల మృతి చెందగా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగళ్ పెల్లి సాయబ్ గూడ 135 బూత్ అధ్యక్షులు వట్నాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి,ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి ఫ్లోర్ లీడర్ రూ. 6000/- రూపాయలు అందజేశారు. అదేవిధంగా ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు శిగ వీరస్వామి గౌడ్ 50 కిలోల బియ్యం అందజేసి జూకంటి మధుసూదన్ గౌడ్ అమ్మ నాన్నల చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. పేదలకు బిజెపి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని గుర్తు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి



జిల్లా మీడియా సెల్ కన్వీనర్ ఉడుతల అశోక్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు శిగ,ప్రభాకర్ గౌడ్, ఆదిభట్ల మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు సిద్ధగొని గణేష్ గౌడ్, ఆదిభట్ల మున్సిపాలిటీ గీతా సెల్ కన్వీనర్ ఉడుగుల యాదయ్య గౌడ్, ఆదిభట్ల మున్సిపాలిటీ కార్యవర్గ సభ్యులు పోతురాజు సుభాష్ గౌడ్, జూకంటి శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డి అక్రమ అరెస్టుకు నిరసనగ దేవరకొండలో రాస్తారోకో



దేవరకొండ, సెప్టెంబర్ 14(తీన్మార్ న్యూస్): రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్న సందర్భంలో అక్రమ అరెస్టుపై నీరసంగా దేవరకొండ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన రాస్తారోకో గురువారం చేపట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, కేతవత్తు లాలు నాయక్, మాట్లాడుతూ 2014, 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో తెలంగాణలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, నిరుద్యోగ యువకులకు నిరుద్యోగ భృతి, అందిస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ఏ ఒక్క నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించలేదని, రాష్ట్రంలోని ఏ నిరుద్యోగికి నిరుద్యోగ భృతి అందలేదని వారు విమర్శించారు. వెంటనే కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని, శాంతియుతంగా పోలీసుల అనుమతితో నిరాహార దీక్ష చేస్తున్న కిషన్ రెడ్డిని పోలీసులు భగ్నం చేయడం, అధికార పార్టీ మరి యు పోలీసుల నియంత వైఖరికి నిదర్శనమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కళ్యాణ నాయక్, అసెంబ్లీ కన్వీనర్ ఏటీ కృష్ణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గాజుల మురళి, పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ సుధాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు జల్దా భాస్కర్, సముద్రాల సహదేవ్, చండీశ్వర్, నారోజు పద్మ, గంజి హరి, వజ్రం కుమార్, సంపెంగుల సైదులు, ఉన్న వెంకటేష్, అంజి, మాతాంగి ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ సీటు దక్కించుకున్న బీద విద్యార్థి

**– విఆర్వన్ ఫౌండేషన్ చేయూత**



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 14 (తీన్మార్ న్యూస్): దేశ వ్యాప్తంగా నిర్వహించే మెడికల్ ( యం బి బి యస్) పోటీ పరీక్ష నీట్ లో, ఆరుట్ల గ్రామానికి చెందిన సింధు అనే బీద విద్యార్థినికి మెడికల్ సీటు కేటాయించ బడింది. దిన కూలీ పని చేస్తున్న పిడుగు సత్య నారాయణకు ఫీజులు భరించే స్తోమత లేక పోవడంతో విఆర్వన్ ఫౌండేషన్ వారు కాలేజీ పూర్తి ఫీజు ( హాస్టల్ ఫీజు మినహా) రూ. 41000 ( కాలేజీ ఫీజు 29000,యూనివర్సిటీ ఫీజు 12000 ) డిడి రూపకంగా చెల్లించి పంపించారు. ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, ప్రదాన కార్యదర్శి డాక్టర్ బిక్షపతి మాట్లాడుతూ సింధు ఏప్రిల్ 2021 సం లో ఆరుట్ల జి ప ఉ పాఠశాల లో పదవ తరగతి పరీక్షలో క్లాస్ టాపర్ గా నిలిచిందనీ, నీట్ పోటీ పరీక్షలో మెడికల్ సీటు పొందడం అభినందనీయమని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు సింధు ను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.మండలంలోని ప్రతిభ గల నిరుపేద విద్యార్థులకు ఫౌండేషన్ ప్రతి యేటా ప్రోత్సాహకాలు అందిస్తున్నదనీ వారు అన్నారు. ఈ యొక్క కార్య క్రమంలో ఫౌండేషన్ సభ్యుడు అశ్వాల బాల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజే హెచ్ 143 మండల అధ్యక్షునిగా గుండు మహేందర్

ఆలేరు, సెప్టెంబర్ 14(తీన్మార్ న్యూస్) టీయూడబ్ల్యూజే హెచ్ 143 అనుబంధ యూనియన్ మండల నూతన కమిటీ గురువారం న స్థానిక పట్టణ కేంద్రంలోని కేజెఆర్ గార్డెన్ లో రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టపర్తి భాస్కర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు జుకంటి అనిల్, ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణ అధ్యర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులు గుండు మహేందర్, ప్రధాన కార్యదర్శి లుగా దూడలా సాగర్, దాడిగే రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ అరె భాను ప్రసాద్, సిరిగిరి స్వామి, గౌరవ అధ్యక్షులుగా జూల శ్రీధర్, ఉపాధ్యక్షులు పాపకారి మాధవ రెడ్డి, అరె నరేష్, సహాయ కార్యదర్శి లుగా కుళ్ల సిద్దులు, ఎర్ర శేఖర్, కోశాధికారి సామల సిద్దులు, ప్రచార కార్యదర్శి అరె సాయి, కార్యవర్గ సభ్యులు జుకంటి బీరప్ప, సీసా సాయి కుమార్, మాదూరు సురేష్, వంశీ రెడ్డి, గుండు మధు సుధన్, తదితరుల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## నెహ్రూ యువ కేంద్రా వరంగల్ ఆధ్వర్యంలో మేరీ మట్టి..మేరీ దేశ్ కార్యక్రమం

హన్మకొండ, సెప్టెంబర్ 14(తీన్మార్ న్యూస్): స్థానిక ములుగు రోడ్ లో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ వారి ఆధ్వర్యంలో మేరీ మెట్టి... మేరీ దేశ్ ఉత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఇండియన్ ఆర్మీ సోల్జర్ కమల్ కుమార్ హాజరై దేశం కోసం మట్టి కోసం వారు చేసిన సేవలను గుర్తు చేశారు ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచే ఇలాంటి ప్రోగ్రామ్స్ చేయడం చాలా ఆనందంగా ఉంది అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువత తాము సేకరించిన మట్టిని కలశంలో వేసి దాని యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర




వరంగల్ వాలంటీర్స్ రాకేష్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో రోజు కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు




మక్తల్, సెప్టెంబరు 14(తీన్మార్ న్యూస్): నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లో కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు కు ముఖ్య అతిథిగా హాజరైన మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకులు హన్మంతు, మహాజన సోషలిస్టు పార్టీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు గుడిసె వెంకటయ్య మాట్లాడుతూ 18 నుంచి 22 వరకు జరగబోయే ప్రత్యేక ప్రస్తుత పార్లేమెంట్ సమావేశలో బిఅర్ఎస్ ఎంపీలు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు కాంగ్రెస్ ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని పార్లేమెంట్ లో ఎస్సి వర్గీకరణ అంశంపై మాట్లాడాలి, మాట్లాడని ఎడల మాదిగల శత్రువుగా మిగిలి పోతారు. వర్గీకరణ చేయని పక్షాన ఈ అసెంబ్లీ ఎన్నికలలో ఓడగొడుతాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బోడి తేజ మాదిగ, వెంకటేష్ మాదిగ, భీమేష్ మాదిగ, హెచ్ వెంకటేష్ మాదిగ,రాములు మాదిగ, రవి మాదిగ, అంజి మాదిగ, కే.శివరాజ్ మాదిగ, జె.అంజప్ప మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అరెస్టు అక్రమం

**– బిజెపి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్**



యాచారం, సెప్టెంబర్ 14(తీన్మార్ న్యూస్): బుధవారం రోజు ఇందిరపార్క్ దగ్గర ఉద్యోగాలు కల్పించాలని నిరుద్యోగ భృతి ఇవ్వాలని 24 గంటల ఉపవాస దీక్ష చేపట్టిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి ని అక్రమంగా అరెస్ట్ చేసి దీక్ష బగ్నం చేసినందుకు నిరసనగా యాచారం మండల కేంద్రం లో బిజెపి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టి బొమ్మ దహనం చేసారు. ఈ యొక్క కార్యక్రమం లో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయుకులు గోగికర్ రమేష్, బీజేవైఎం మాజి జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు విక్రమ్, బిజెపి సీనియర్ నాయుకులు మస్కు అబ్బయ్య, సంతోష్, బొడ్డు బాష గుప్త, ఉపాధ్యాక్షులు పత్తి రాజు, విష్ణు రెడ్డి, గౌర లక్ష్మన్, ప్రధాన కార్యదర్శి నడుకుడి కృష్ణ, కార్యదర్శి గొరిగే హరికృష్ణ, ఎస్సి మోర్చా అధ్యక్షులు గడ్డం దయాకర్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి సంగేమ్ శ్రీనాథ్, కార్యదర్శి బన్నే శివ, పాండు, జాపాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

**– ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**

**– కర్ణంగూడ, చెర్లపటేల్ గూడ,తుర్కగూడ గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు**

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 14(తీన్మార్ న్యూస్): సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, ఇబ్రహీంపట్నం మండలంలోని కర్ణంగూడ, చెర్లపటేల్ గూడ, తుర్కగూడ గ్రామాలలో రూ 1.15 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో శంకుస్థాపన ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతు సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాజకీయాలక తీతంగా గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతున్నా యన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగుతందన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో జెడ్పీటీసీ బూపతి గల్లా మహిపాల్,ఎంపీపీ కృపేష్, కర్ణగూడెం సర్పంచ్ వంగేటి కవిత తిరుమల్ రెడ్డి, చెర్లపటేల్





గూడ సర్పంచ్ గీతా రాంరెడ్డి, ఉపసర్పంచ్ నరేందర్, తుర్కగూడ సర్పంచ్ కత్తుల పవిత్ర కుమార్, ఎంపీటీసీ లు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, తధితరులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్ లపై పెయింట్ తో సూచికలు ఏర్పాటు

**– ఆర్ అండ్ బీ అధికారులకు ధన్యవాదాలు తెలిపిన అతహర్**



భువనగిరి టౌన్, సెప్టెంబర్ 14(తీన్మార్ న్యూస్): పట్టణ కేంద్రంలోని కోర్ట్ ఎదురుగా కొద్ది కాలం క్రితం స్పీడ్ బ్రేకర్ లు ఏర్పాటు చేసి వాటి పై ఎలాంటి సూచికలు ఏర్పాటు చేయకపోవడం వలన



వాహనాదారులు తీవ్ర ఇబ్బందులకు గురికావడం జరిగిందని వై ఎస్ ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు అతహర్ తెలిపారు. గత వారం వై ఎస్ ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో స్పీడ్ బ్రేకర్ లపై రేడియం స్టిక్కర్ లు వేసి నిరసన తెలపడం జరిగిందని తర్వాత ఆర్ అండ్ బీ అధికారులకు ఫోన్ ద్వారా విషయం తెలపగా వెంటనే స్పందించి వైట్ పెయింట్ తో సూచికలు వేయడం జరిగిందని తెలిపారు. పట్టణ ప్రజల తరుపున అతహర్ ఆర్ అండ్ బీ అధికారులకు ధన్యవాదములు తెలియచేసారు.

## గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాల పంపిణీ

తూప్రాన్, సెప్టెంబర్ 14(తీన్మార్ న్యూస్): మండలంలోని కొనాయపల్లి గ్రామంలో పశువులకు ముందస్తుగా గాలికుంటు వ్యాధి సోకకుండా నివారణ టీకాల కార్యక్రమాన్ని సర్పంచ్ కంకనాల పాండు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ టీకాల కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. టీకాలు వేయడం వల్ల పశువులలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి పశువులు ఆరోగ్యంగా ఉంటాయని వెటర్నరీ



అధికారులు తెలిపారు. పాలు ఇచ్చే పశువులకు ఈ వ్యాధి సోకినట్లయితే కాళ్లల్లో పుండ్లు మరియు నోట్లో పొక్కులు ఏర్పడి పశువులు మేత మేయక అనారోగ్యానికి గురై పాల దిగుబడి తగ్గి రైతులకు నష్టం వాటిల్లు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరి ఆఫీసర్ సుదర్శన్ పాని, సహాయ పశు వైద్యులు లింగమూర్తి, గోపాలమిత్ర అశోక్, ఓఎస్ రామ కృష్ణ, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామంలో భాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం

తూప్రాన్, సెప్టెంబర్ 14(తీన్మార్ న్యూస్): మెదక్ జిల్లా, తూప్రాన్ మండలం, ఆదర్శ గ్రామం మల్కాపూర్ లో గత రెండు రోజులు క్రితం మహమ్మద్ షౌకత్ అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులు తాళలేక మనస్తాపానికి గురై ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ పరిస్థితులు దృష్ట్యా భాదిత కుటుంబానికి గ్రామానికి చెందిన సక్సెస్ యూత్ సభ్యులు బాసటగా నిలిచి ఇరువై వేలు రూ. 20,000/- ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం యూత్ సభ్యులు మాట్లాడుతూ షౌకత్ కుటుంబానికి సక్సెస్ యూత్ సభ్యులు అండగా ఉంటామని భరోసా ఇచ్చి కుటుంబ సభ్యులను ఓదార్చారు.



కార్యక్రమంలో సక్సెస్ యూత్ సభ్యులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి పాల్పడితే అదే చౌరస్తాలో ఉరి తీయండి

- నన్ను నమ్ముకుని నా వెంట ఉండే వారికోసం నా చివరి శ్వాస వరకు అండగా ఉంటా
- 50 ఏళ్ల క్రితం వనపర్తిలో పైసలు ముద్రించే యంత్రాలు విద్యుత్ తయారీ యంత్రాలు ఉన్నాయి
- కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులతో తూడి మేఘారెడ్డి





వనపర్తి టౌన్, సెప్టెంబర్14(తీన్మార్ న్యూస్): జరగబోయే ఎన్నికల్లో తనకు సహకరించి తనను ఆశీర్వదించాలని, మీ ఆశీర్వాదాలతో నేను అందలమెక్కి అవినీతికి పాల్పడినట్లు మీరు గుర్తిస్తే ఇదే చౌరస్తాలో ఉరి తీయాలని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు తూడి మేఘరెడ్డి అన్నారు. ఈనెల 17న తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ఆధ్వర్యంలో జరిగే కాంగ్రెస్ విజయభేరి సన్నాహక సభకు కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని మేఘనా రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర యువజన అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రవ్యాప్తంగా విజయం సాధిస్తుందని, వనపర్తి నియోజకవర్గం లోను కాంగ్రెస్ పార్టీని విజయం సాధిస్తుందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచించిన వ్యక్తికే ఎమ్మెల్యే సీటు వస్తుందని ఎవరికి సీటు వచ్చినా తామందరం కలిసి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తామని శివసేన రెడ్డి పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మేఘారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తామే అభివృద్ధి చేసామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 10 జిల్లాలుగా ఉన్న రాష్ట్రం 33 జిల్లాలుగా ఏర్పడిందని ఈ 33 జిల్లాల్లోనూ అన్ని జిల్లాలకు మెడికల్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు, అన్ని మంజూరు అవుతున్నాయని, కేవలం వనపర్తి జిల్లాకు మాత్రమే మంజూరు కావడం లేదని, అదేదో తామే అభివృద్ధి చేశామని చెప్పడం హాస్యాస్పదమని విమర్శించారు. రోడ్ల విస్తరణ చేశామని చెప్పుకునే అధికార పార్టీ నాయకులు 2018 నాటికే నాగర్కర్నూల్, కొత్తకోట లాంటి పట్టణాల్లో రోడ్ల విస్తరణ పూర్తయిందని పట్టణ అభివృద్ధిలో భాగంగా చేసిన పనులను సైతం తామేదో చేశామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని, రోడ్ల విస్తరణ లో భాగంగా రోడ్డు కటింగ్ వ్యవహారంలో ప్యాకేజీల వ్యవహారం నడిపి తమ జేబులు నింపుకున్నారే తప్ప నిరుపేద కుటుంబాలైన చిరు వ్యాపారులకు ఎలాంటి న్యాయం జరగలేదని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో చేపట్టిన పనులు కూడా తమ పేరును పెట్టుకోవడం సిగ్గుచేటు, వనపర్తి రాజా రామేశ్వరరావు తనకున్న ఆస్తులను ప్రభుత్వ పరంగా చేసిన తన పేరు ఎక్కడ కూడా వాడుకోలేదని గుర్తు చేశారు. నీళ్ల ట్యాంకులకు రంగులేసి మిషన్ భగీరథ పనులు చేశామని తెలంగాణ వచ్చిన తర్వాతే మీరందరూ నీళ్లు తాగుతున్నారన్నట్లుగా వ్యవహరించడం తెలంగాణ పార్టీ నాయకులకే చెల్లిందని ఎద్దేవా చేశారు. కానాయపల్లిలోని శంకర సముద్రం వద్ద ఇన్నర్ కెనాల్, ఔటర్ కెనాల్ కు సంబంధించిన పనులు అప్పటికే పూర్తయ్యాయని రింగుబండ్ పనులు పూర్తయితే దాని నుంచి నీళ్లు సరఫరా అవుతాయన్న కోణంలో తాను రింగుబండ్ పనులు పూర్తి చేస్తే వాటి ద్వారా పానగల్ మండల వరకు నీళ్లు వెళ్ళాయని పనులు చేసిన తనకు మాత్రం ఎటువంటి బిల్లులు అందకపోగా తన పేరు మీద కూడా బిల్లులు చేసుకొని తిన్న ఘన చరిత్ర ఉన్న నాయకులు వనపర్తి లో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఉన్న ఆస్తుల వివరాలు నేడు అక్రమంగా సంపాదించిన ఆస్తుల వివరాలు ఏ విధంగా పెరిగాయని, అవినీతి కార్యకలాపాల్లో సహకరిస్త లేరన్న కలెక్టర్లకు అధికారులకు రాత్రికి రాత్రే ఏ విధంగా ట్రాన్స్ఫర్ అయ్యాయని వీటన్నింటికీ కారణం ఎవరు అన్నది అందరికీ తెలిసిన విషయమేనని పేర్కొన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతూ భూకబ్జాలకు నాయకులు తెరలేపారని దాంతో నిరుపేదలు నిరుపేదలు గానే మిగిలిపోయారని ఆయన అన్నారు. పాలమూరు రంగారెడ్డిలో భాగమైన ఏదుల రిజర్వాయర్ను సందర్శనార్థం ప్రతినిత్యం ఎందరినో పంపుతున్న నాయకుడు ఆ పాలమూరు రంగారెడ్డి వల్ల వనపర్తి నియోజకవర్గ పరిధిలోని గ్రామాల ఆయకట్టుకు ఎంత నీరు వస్తుందో అని చెప్పాలని డిమాండ్ చేశారు. సందర్శకులను ఏదుల రిజర్వాయర్ కాకుండా తాను కబ్జా చేసిన స్థలాలకు పంపించి ఈ విధంగా చూపించాలని పేర్కొన్నారు. ఎండాకాలం వర్షాకాలం చలికాలం ఇకపై వచ్చేది మన కాలమేనని ఎవరు కూడా ఎక్కడ అధైర్య పడవద్దని మీ వెనకాల నేను ఉండి ఎక్కడి వరకైనా మీకోసం వస్తానని ఆయన నాయకులు కార్యకర్తలకు భరోసా కల్పించారు. ప్రస్తుతం అధికార మదంతో ఉన్న బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలను, నాయకులను ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తారని వారు అంతకుమించి మనను ఏమి చేయలేరని అందరూ కూడా ధైర్యంగా నిలబడి ఎదురు తిరిగి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రానున్న కాలంలో ఈ అవినీతి పాలను దూరం చేయవచ్చునని మేఘ రెడ్డి సూచించారు. కండువా కప్పుకుంటేనే తమకు పనులు ఇస్తామని, తమ పనులు కొనసాగనిస్తామని ఎంతో మందిని ప్రలోభ పెడుతూ బెదిరిస్తున్నారని మేఘ రెడ్డి పేర్కొన్నారు. ఓడిపోయే నాయకుడు ఇలాంటి దుచ్చెర్లకు పాల్పడుతూనే ఉంటారని, తెలంగాణ ప్రభుత్వం అమలయ్యాక నిరుద్యోగ యువతను తాగుడుకు బానిసకుచేసింది తప్ప ఉద్యోగ కల్పన ఎక్కడ కూడా చేయలేదన్నారు. ఈ క్రమంలో 3వేల వైన్ షాపులు 60 వేల బెల్ట్ షాపులు కొనసాగిస్తూ నిరుద్యోగ యువత బతుకును బజారుపాలు చేస్తున్న పార్టీ టిఆర్ఎస్ పార్టీ అన్న ఆయన విమర్శించారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ప్రజలను మభ్యపెడుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను చూపించాలని, డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చిన గ్రామాలలో తాము ఓట్లు కూడా అడగమని ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన గ్రామాలలో వారు కూడా ఓట్లు అడగరాదని మేఘ రెడ్డి సవాల్ విసిరారు. దళిత బంధు బీసీ బందు అంటూ ప్రొసీడింగులు జారీ చేసి ప్రజలను మభ్యపెట్టే నాయకులు వారికి నిధులు మంజూరు చేసి దళిత బంధు బీసీ బందు ఇచ్చామని చెప్పుకుంటే బాగుంటుందని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించుకునేందుకు ఐదు లక్షల రూపాయలు, ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, ప్రతి ఇంటికి 500 కే సిలిండర్, ప్రతి మహిళ రాష్ట్రంలో ఎక్కడికైనా తిరిగి ఎందుకు బస్సులో ఉచిత ప్రయాణం, చదువుకునే విద్యార్థులకు స్కూటీల పంపిణీ, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లతోపాటు ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లకు నిధుల మంజూరు లాంటి ఎన్నో పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతుందని ప్రస్తుతం పింఛనందుకునే ప్రతి ఒక్కరికి కుటుంబంలో ఎంత మంది ఉన్నా వారికి ఒక్కొక్కరికి 4000 పెన్షన్ మంజూరు చేసేదే కాంగ్రెస్ పార్టీ అని మేఘ రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 17వ తేదీన తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే కాంగ్రెస్ విజయభేరి కార్యక్రమానికి ప్రతి గ్రామ గ్రామం నుంచి భారీ ఎత్తున తరలిరావాలని వారికి అన్ని ఏర్పాట్లు చేస్తామని, తన విజయానికి తనతో పాటు నడిచే అందరిని కూడా ఎల్లవేళలా గుర్తుంచుకుంటానని నాతో పాటు ఉండే అందరికీ కూడా తాను అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో వనపర్తి కాంగ్రెస్ అధ్యక్షులు రవికుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు రాధాకృష్ణ, వెంకటేష్ బ్రహ్మాచారి, సర్పంచులు, శ్రీనివాస్ రెడ్డి, రాధాకృష్ణ, రమేష్ యాదవ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సత్య రెడ్డి, సతీష్, రాములు, రంజిత్, వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, సురేందర్ గౌడ్, శంకర్ నాయక్, శ్రీహరి గట్టు యాదవ్, సతీష్ యాదవ్,ఎంపీటీసీలు, మాజీ ఎంపిటిసిలు, సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.


# సోనియమ్మకు స్వాగతం పలకడం ప్రతి ఒక్కరి బాధ్యత

- వి.హనుమంతరావు
- ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్ళాలి
- బీర్ల ఐలయ్య





భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 14(తీన్మార్ న్యూస్): యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విహెచ్ హనుమంతరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈనెల 17వ తేదీన జరగబోయే కాంగ్రెస్ విజయభేరి సభకు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విహెచ్ హనుమంతరావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న మోసాలను వివరించారు. తెలంగాణ కోసం యావత్ సకల జనుల పోరాటం, విద్యార్థుల ఆత్మబలిదానాలు చూసి చలించి తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ అన్నారు. అందుకే ఆ మహానాయకురాలికి స్వాగతం పలకడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, విజయ భేరి సభను విజయవంతం చేసేందుకు పార్టీ నేతలతో జిల్లా కాంగ్రెస్ నేతలు సమన్వయం చేసుకోవాలన్నారు. సోనియా గాంధీ సెప్టెంబర్ 17వతేదీన మీటింగ్ లో "5 గ్యారెంటీ స్కీమ్""పథకాన్ని ప్రకటిస్తారన్నారు. 18న క్యాడర్ అంతా రాష్ట్రంలోని గడప గడపకు వెళ్లి ఈ పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. ఏది ఏమైనా ఈ ఎన్నికల్లో అవినీతికి కేరాఫ్ గా మారిన కేసీఆర్ ను ఓడించి తీరాలన్నారు. తరుచూ తెలంగాణ తెచ్చిన అని చెప్పుకుంటూ కేసీఆర్ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. ఇచ్చిన మన కాంగ్రెస్ సత్తా ఏందో చూపించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గం లోని గ్రామ, గ్రామానికి వెళ్లి ప్రజల కష్టాలు తీర్చేందుకు కృషి చేద్దామని విహెచ్ హనుమంతరావు అన్నారు. ఈ మీడియా సమావేశంలో ఆలేరు నియోజకవర్గం సభ జనసమికరణ ఇంచార్జ్ పసుపుల ప్రభాకర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య, టిపిసిసి సెక్రటరీ జనగామ ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఈరసారపు గిరి గౌడ్, ఎంపీపీలు చీర శ్రీశైలం, తండా మంగమ్మ శ్రీశైలం, కౌన్సిలర్లు మ్యాఖర్ల మల్లేష్, మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, యాసా లక్ష్మరెడ్డి, ఎంపిటిసిలు శ్రీనివాస్ యాదవ్, మోహన్ బాబు, రాంరెడ్డి, సర్పంచ్ జన్నాయికోడ్ నాగేష్, యాదగిరిగుట్ట సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు భరత్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు బంధరపు బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు నిరపరాధికా బయటికి రావాలని ప్రత్యేక పూజలు చేసిన రామన్ గౌడ్



పెబ్బేరు. సెప్టెంబర్ 14(తీన్మార్ న్యూస్): తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టును కండిస్తూ, చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో నిరపరాధిగా బయటకి రావాలని కోరుకుంటూ బిచుపల్లి ఆంజనేయస్వామి దేవాలయంలో 108 కొబ్బరి కాయలు కొట్టి ప్రతేక పూజలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రామన్ గౌడ్ పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులకు మురళి గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'డబ్బు ఎక్కువ వుంది అని చదువు ఆపొద్దు'

- అదే చదువు డబ్బు లేక ఆగిపోవద్దు'
- ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి





పాలేరు, సెప్టెంబర్ 14(తీన్మార్ న్యూస్): పాలేరు నియోజకవర్గంలో రానున్న కాలంలో విద్య రంగంలో ఇంకా ఎన్నో ముందడుగులు వేయాలని ఆశిస్తూ, ఎప్పుడు మీ చదువుల కోసం నేనున్నాను అని మరోసారి మాటయిస్తున్నానని ఎమ్మెల్యే కందాళ అన్నారు.

ఖమ్మం రూరల్ మండలం, మద్దులపల్లి గ్రామ పరిధిలో నూతనంగా నిర్మించే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులకు రాష్ట్ర వైద్య,ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తో పాటుగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, డీసీసీబీ చైర్మన్ కురాకూల నాగభూషణం, విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, రైతు సమన్వయ సమితి చైర్మన్ నల్లమల వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్, సీపీ.విష్ణు వారియర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాల మాట్లాడుతూ మన తెలంగాణ వచ్చాక, రాష్ట భవిష్యత్తు చదువు పైనే ముఖ్యంగా ఆధారపడి వున్నది అనే సిద్ధాంతాన్ని గట్టిగా నమ్మి సీఎం కెసిఆర్ విద్యా రంగాన్ని ఒక ప్రత్యేక దృష్టితో నిజమైన దార్శనిక విజ్ఞతతో తెలంగాణలో శిథిలమైన విద్యా పునాదులను నిశితంగా పరిశీలించి ఏ విధంగా విద్యా రంగాన్ని అభివృద్ధి చేయాలి. ఎటువంటి మౌలిక వసతులు కల్పించాలి. ఎన్ని కొత్త విద్యాసంస్థలు నిర్మించాలి. అనేటువంటి అన్ని రకాల అంశాలను పరిశీలించి, అంగన్వాడీ నుండి ప్రైమరీ స్కూల్ వరకు గురుకులాల నుండి వేద పాఠశాలల వరకు ఇంటర్ కాలేజీల నుండి ఉన్నత విద్యలైన మెడిసిన్, ఇంజనీరింగ్, నర్సింగ్ వరకు తెలంగాణ లో ఒక కొత్త విద్యా మోడల్ ని ప్రవేశపెట్టారు అన్నారు. ఒక్క మాటలో చెప్పాలి అంటే 'మన మొదటి అక్షరమైన 'అ' నుండి నేటి ప్రపంచ లక్ష్యమైన 'అమెరికా' వెళ్ళటానికి కావాల్సిన చదువులు అన్ని తెలంగాణలో వున్న ప్రతి నియోజకవర్గానికి చేరువ అయ్యేలా కెసిఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఇంక నా మొదటి లక్ష్యం మన పాలేరు లో నియోజకవర్గంలో వున్న అందరి పిల్లలకు ఉన్నత విద్య అందించటం. సుమారుగా 40,000 వేల మంది విద్యార్థులు వున్నా మన పాలేరు నియోజకవర్గం లో అంగన్వాడీ నుండి పదవ తరగతి కి 30,0000 వేల మంది వున్నారు. ఇంటర్, డిగ్రీ, వృత్తి సంబంధింత కోర్స్ ల కోసం ఇప్పటికి జిల్లా దాటి వెళ్తున్న పరిస్థితి దీనిని మార్చాలని ఉన్నత చదువులు కూడా మనం మన నియోజకవర్గం లోనే, మన జిల్లాలోనే చదివే అవకాశం కల్పించే విధంగా నేను కృషి చేస్తానని మాట ఇచ్చారు.



# కుర్రారంలో ఓటు వేసే విధానంపై అవగాహన





రాజాపేట, సెప్టెంబర్ 13(తీన్మార్ న్యూస్): మండలంలోని కుర్రారం గ్రామంలో ఈవీఎం & వివిపెట్ యంత్రం ద్వారా ఓటు వేసే విధానంపై ప్రభుత్వం అవగాహన కల్పిస్తున్న కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామపంచాయతీ వద్ద గ్రామస్తులకు గ్రామ ఉపసర్పంచ్ బూత్కూర్ నర్సింహారెడ్డి సమక్షంలో అవగాహ కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిరుపేద్ధ కుంటుంబంలో ఆణిముత్యం

- పిడుగు సింధుకు అండగా జెర్కొని రాజు



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 14 (తీన్మార్ న్యూస్): నీట్ ద్వారా మెడికల్ సీటు దక్కించుకున్న బీద విధ్యార్థినికి జెర్కొని రాజు ఆర్థిక సహాయం అందజేసారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే మెడికల్ ( యం బి బి యస్) పోటీ పరీక్ష నీట్ (నీట్) లో, ఆరుట్ల గ్రామానికి చెందిన సింధు అనే బీద విధ్యార్థినికి మెడికల్ సీటు కేటాయించ బడింది. దిన కూలీ పని చేస్తున్న పిడుగు సత్య నారాయణకు ఫీజులు భరించే స్తోమత లేక పోవడంతో జెర్కొని రాజు కాలేజీ ఫీజు కొరకు రూ.25000/- రూపాయలు సింధుకు అందజేశారు. ఈ సందర్బంగా జెర్కొని రాజు మాట్లాడుతు ఆర్థిక స్తోమత లేని ప్రతి పేద విద్యార్థి చదువుల్లో ఉన్నత స్థాయికి చేరాలని, అన్ని దానాల్లోకెల్లా విద్యా దానం గొప్పదని తెలియజేస్తూ విద్యను మించిన ఆస్తి లేదన్నారు. నగదు దానం చేస్తే తగ్గి పోవచ్చు కానీ విద్యా దానం చేస్తే ఎంతో మంది జీవితాలను వెలిగిస్తుందని, విద్యకు ఆర్థిక స్తోమత అడ్డు కాకుడదనే ఉద్దేశంతో సింధు చదువులకై సహాయం అందించానని అన్నారు.

# రామన్నపేట బిఎస్పి మండల మహిళా కమిటీ ఎన్నిక

- మహిళా కో కన్వీనర్ గా గుడాపూరి సంతోష ముదిరాజ్
- మండల మహిళా కార్యదర్శి గా బందెల అనిత





రామన్నపేట, సెప్టెంబర్ 14(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండల బిఎస్పి పార్టీ మహిళా కమిటీ ఎన్నుకున్నారు. కో కన్వీనర్ గా ఎన్నారం గ్రామానికి చెందిన గుడాపూరి సంతోష ముదిరాజ్ ని, మండల మహిళా కార్యదర్శి గా మునిపంపుల గ్రామానికి చెందిన బందెల అనితను నకిరేకల్ మహిళ కన్వీనర్ మర్రి శోభ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ రామన్నపేట మండలంలో మహిళలు ఎంతో వెనుకబడి ఉన్నారని, వారికోసం కష్టపడి పని చేస్తానని వారు అన్నారు. మహిళలను గుర్తింపు తెచ్చేవిదంగా బిఎస్పీ పార్టీ కీలకమైన పోస్టులు ఇస్తున్నారని అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీలో మండలంలో పనిచేయడం మాకెంతో ఆనందంగా ఉందని, పార్టీ అధినేత మాయావతిని స్పూర్తిగా తీసుకొని మహిళలు ఎంతో అవుతున్నారన్నారు. భవిష్యత్ కార్యాచరణలో చైతన్యవంతులు మహిళలు ముందుకు తీసుకెళ్లడమే నా బాధ్యతగా నిర్వహిస్తారని ఆమె అన్నారు. మహిళలను గుర్తించి కీలకమైన స్థానంను కల్పించడంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి ఆ విలువలు దక్కుతాయన్నారు. నా ఎంపికకు సహకరించిన నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని కి, నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, మండల అధ్యక్షులు మేడి సంతోష్, మండల మహిళా కన్వీనర్ కక్కిరేణి శిరీష లకు కృత్ఞతలు తెలిపారు.

# అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- కనీస వేతనం రూ.26,000/- ఇవ్వాలి
- రిటైర్మెంట్ వయస్సు 60 ఏండ్లుగా నిర్ణయించాలి
- బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని డిమాండ్








నార్కట్ పల్లి, సెప్టెంబర్ 14(తీన్మార్ న్యూస్): మండల తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో గురువారం చేపట్టిన ధర్నాలో బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని పాల్గొని మాట్లాడుతూ 40 ఏండ్ల నుంచి సేవలదిస్తున్న అంగన్వాడీ ఉద్యోగులను ఎందకు పర్మినెంట్ చేయడం లేదని ప్రశ్నించారు. అంగన్వాడీలు గ్రామాల్లో బాలింత లకు, పిల్లలకు పౌష్టికారాన్ని అందిస్తున్నారని, ప్రభుత్వ సర్వేలు చేపడుతున్నారన్నారు. ఇప్పటికీ అంగన్వాడీ టీచర్ రూ.13843/- ఆయాలకు రూ.7800/- వేతనాలు ఇస్తున్నారని వాటితో వారి కుటుంబం ఎలా గడుస్తుందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారికి రూ.26వేల కనీస వేతనమివ్వాలన్నారు.

నిత్య సరుకులు ధరలు విపరీతంగా పెరి గాయని, ఇంటి అద్దెలు, గ్యాస్ ధరలు, కూరగాయల ధరలు పెరిగాయని, దీంతో ప్రస్తుతం వస్తున్న జీతం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వారిని పర్మినెంట్ చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవేళ స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నార్కట్ పల్లి మండల అధ్యక్షులు చెరుకుపల్లి శాంతి కుమార్, చిట్యాల మండల అధ్యక్షులు గ్యార శేఖర్, కేతేపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, కృష్ణ, మహేష్, సంతోష్, ఉదయ్, యోగి, బిఎస్పి నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల లో అండర్ పాసింగ్ బ్రిడ్జి నిర్మించాలని సంతకాల సేకరణ









నకిరేకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 14(తీన్మార్ న్యూస్): చిట్యాల పట్టణ కేంద్రంలో ప్రతిరోజు జరుగుతున్న ప్రమాదాల దృష్ట్యా జాతీయ రహదారిపై అండర్ పాసింగ్ బ్రిడ్జి నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలని బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో వున్న దుకాణదారులు సంఘీభావంగా ప్రతి ఒక్కరు సంతకాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చిట్యాల పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ ఎక్కువ కావడంతో విపరీతమైన రద్దీ ఏర్పడి తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తూ ఎంతో మంది మృత్యువాత పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ కేంద్రంలో అండర్ పాసింగ్ బ్రిడ్జి నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడం స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఈ హైవే మీద గుండా ప్రతి రోజు లక్షల వాహనాలు తిరుగుతూ ఉంటాయన్నారు. చిట్యాల గుండా భువనగిరి మీదుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వైపు భారీ వాహనాలు పోవడం వల్ల భారీ ట్రాఫిక్ జామై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

హైదరాబాద్ నుంచి విజయవాడ, విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు స్పీడ్ గా రావడం వల్ల రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాలుజరుగుతున్నాయి అని అన్నారు. ఇకనైనా పాలకులు మేల్కొని వెంటనే ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేసి అండర్ పాసింగ్ బ్రిడ్జి ను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ మర్రి శోభ, చిట్యాల మండల అధ్యక్షులు గ్యార శేఖర్, కేతేపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, మండల సలహా దారులు జిట్టా నర్సింహా రాజు, చుక్క నర్సింహా, మహేష్, యోగి, సంతోష్ బిఎస్పి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా ను పరామర్శించిన జయప్రకాశ్



రాజోలి, సెప్టెంబర్ 14(తీన్మార్ న్యూస్): మండల పరిధిలోని పచ్చర్ల గ్రామం లో పనిచేస్తున్న ఆశా వర్కర్ కమ్రున్ అనారోగ్యం కారణంగా బాధపడుతూ ఉండగా కుటుంబ సభ్యులు కర్నూల్ లోని భారతి శ్రీ ఆసుపత్రికి తరలించి ఆమెకు ఆపరేషన్ చేయించారు. విషయం తెలిసిన వెంటనే తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ హుటహుటీన కర్నూల్ సిటీ లో ఉన్న భారతీ శ్రీ ఆసుపత్రికి వెళ్లి ఆశా వర్కర్ కమ్రు న్ ను పరామర్శించారు. ఆమె ఆరోగ్య బాగోగులు గురించి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ ను కలిసి ఆమె కు మెరుగైన వైద్యం అందించాలని, త్వరగా కోలుకోవాలని ఆయన మాట్లాడుతూ తెలిపారు. యూనియన్ నాయకులు రంజిత్ కుమార్ అన్నారు.

# ఆర్యవైశ్యుల శ్రావణమాస బోనాల పండగ



రాజాపేట, సెప్టెంబర్ 14(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలో శ్రావణ మాస అమావాస్య సందర్భంగా గురువారం ఆర్య వైశ్య మహిళలు మండల కేంద్రంలోని గడికోట పోచమ్మ కు భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్య వైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి బెజగం సంతోష్ కుమార్, పులిగిల్ల నర్సిములు, నంగ్గునూరి ప్రభాకర్, పుల్లూరు శ్రీనివాస్, ఇమ్మడి వెంకటేశం, బెజగం నాగభూషణం, నుంగునూర్ రాజు, మాశెట్టి శ్రీనివాస్, సత్యనారాయణ, తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్థకు బకాయిల భారం



జగిత్యాల : నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌కు జగిత్యాల జిల్లాలో బకాయిలు గుదిబండగా మారాయి. విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్న ఎన్‌పీడీసీఎల్‌లో బకాయిల భారంతో నిర్వహణ కష్టతరమవుతోంది. ఇందులో పరిశ్రమలు, ప్రభుత్వ శాఖల ద్వారా చెల్లించాల్సిన బకాయిలు అధికంగా ఉన్నాయి. ఎన్నిసార్లు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించినా ప్రభుత్వసంస్థల నుంచి అంతంతమాత్రంగానే వసూళ్లు అవుతున్నాయి. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 5,08,815 మంది విద్యుత్ వినియోగదారులున్నారు. ఇందులో గృహ కనెక్షన్లు 3,23,712, గృహేతర కనెక్షన్లు 37,594 మంది, పరిశ్రమలు 2,813, పత్తి పరిశ్రమలు 1,212, వ్యవసాయ కనెక్షన్లు 1,34,473, పబ్లిక్ లైటింగ్ 6,110, సాధారణ కనెక్షన్లు 1,805, తాత్కాలిక కనెక్షన్లు 135 ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 132/133 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లు 8, 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లు 116 ద్వారా విద్యుత్ సరాఫరా జరుగుతోంది. జిల్లా వ్యాప్తంగా 23,326 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు పనిచేస్తున్నాయి. జగిత్యాల విద్యుత్ సర్కిల్ పరిధిలో రూ. 79.64 కోట్లు బిల్లుల బకాయిలున్నాయి. ఇందులో గృహ వినియోగదారుల బకాయిలు రూ. 11.10 కోట్లు, గృహేతర కనెక్షన్ల బకాయిలు రూ. 4.85 కోట్లు, పరిశ్రమల బకాయిలు రూ. 71.14 లక్షలు, వ్యవసాయ బకాయిలు రూ. 2.44 కోట్లు, పబ్లిక్ లైటింగ్ రూ. 5.76 కోట్లు, సాధారణ కనెక్షన్ల బకాయిలు రూ. 1.67 కోట్లు ఉన్నాయి. కాలనీ లైటింగ్, ఎలక్ట్రిక్ కో ఆపరేటివ్ సొసైటీ, రైల్వే ట్రాక్షన్ తదితర వాటికి చెందిన హెచ్‌టీ కనెక్షన్ల బకాయిలు రూ. 53.40 కోట్లు ఉన్నాయి. జిల్లాలో వివిధ ప్రభుత్వ సంస్థలకు చెందిన విద్యుత్ బకాయిలు రూ. 57.08 కోట్లు ఉన్నాయి. ఇందులో రెవెన్యూ కార్యాలయాల బకాయిలు రూ. 42.68 లక్షలు, విద్యాసంస్థలు రూ. 1.03 కోట్లు, మోడల్‌స్కూల్స్ రూ. 9.99 లక్షలు, వ్యవసాయ శాఖ కార్యాలయాలు రూ. 85 వేలు, వ్యవసాయ మార్కెట్‌లు ఏడు వేలు, రైతు వేదికలు రూ. 3.22 లక్షలు, హౌజింగ్ (డబుల్ బెడ్‌రూం ఇళ్ల పథకం) రూ. 5.37 లక్షలు, ప్రభుత్వ ఆసుపత్రులు రూ. 22.66 లక్షలున్నాయి. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రూ. 85.25 లక్షలు, నర్సింగ్ కళాశాల రూ. 2.65 లక్షలు, పోలీస్ స్టేషన్స్ రూ. 10.72 లక్షలు, పోలీస్ క్వార్టర్స్ రూ. 67.47 లక్షలు, పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ రూ. 3.31 లక్షలు, ఇన్‌ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ ఫైబర్ గ్రిడ్ రూ. 1.62 లక్షలు, మండల పరిషత్‌లు రూ. 6.72 లక్షలు విద్యుత్ బకాయిలు చెల్లించాల్సి ఉంది. జిల్లాలోని గ్రామ పంచాయతీలు రూ. 1.01 కోట్లు, నీటి పారుదల సంస్థ రూ. 26.71 కోట్లు, వాటర్ గ్రిడ్ రూ. 13.99 కోట్లు, కాళేశ్వరం ప్రాజెక్టు రూ. 11.73 కోట్లు విద్యుత్ బకాయిలు చెల్లించాల్సి ఉంది.

# కలగానే మిగిలిన స్టేడియం నిర్మాణం



నర్సాపూర్ : నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో స్టేడియం నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు కేటాయించినా స్థలం విషయంలో స్పష్టత లేకపోవడంతో పనులు ప్రారంభంకావడం లేదు. నర్సాపూర్‌లో జూనియర్ కళా శాల మైదానంలోనే పట్టణవాసులు క్రీడలు ఆడుతుంటారు. సునీతారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అక్కడే స్టేడియం నిర్మించాలని నిధులు మంజూరు చేయించారు. రూ. 60 లక్షలతో నిర్మాణం చేపట్టడానికి 2013 డిసెంబరులో అప్పటి క్రీడాశాఖ మంత్రి శ్రీదర్‌బాబు శంకుస్థాపన చేశారు. కానీ పనులు కార్యరూపం దాల్చలేదు. తెలంగాణ వచ్చిన తరువాత ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తొలివిడత ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో స్టేడియం నిర్మాణానికి రూ.2కోట్లు మంజూరు చేయించారు. అప్పుడు కూడా నిర్మాణం ప్రారంభం కాలేదు. 2020లో సీఎం కేసీఆర్ నర్సాపూర్ పర్యటనలో మున్సిపాలిటీకి రూ. 25 కోట్లు స్పెషల్ ఫండ్ కేటాయించారు. ఈ నిధుల్లో రూ.2కోట్లు స్టేడియం కోసం కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. స్పెషల్ ఫండ్ నిధులతో చేపట్టిన వివిధ పనులు ప్రారంభం కాగా స్టేడియం నిర్మాణం మాత్రం ఎటూ తేలడం లేదు. స్టేడియం నిర్మాణానికి జూనియర్ కాలేజీ మైదానం సరిపోదని పేర్కొంటూ అధికారులు వెనకాడుతున్నారని తెలుస్తున్నది. గతంలో రెండుసార్లు నిధులు కేటాయించినప్పుడు లేనిది ప్రస్తుతం స్థలం సరిపోదని పేర్కొనడం విడ్డూరంగా ఉందని స్థానికులు విమర్శిస్తున్నారు. మరోచోట అనువైన స్థలం కేటాయించడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. రెండ్రోజుల క్రితం కలెక్టర్ రాజర్షిషా నర్సాపూర్‌లో అభివృద్ధి పనులపై నిర్వహించిన సమీక్షలోనూ స్టేడియం నిర్మాణానికి స్థల సేకరణ త్వరగా పూర్తిచేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు. జూనియర్ కాలేజీ ప్రాంగణంలో కాలేజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆడిటోరియంను క్రీడాకారులు ఇండోర్ స్టేడియంగా వినియోగించుకునేవారు. కొత్త ఇండోర్ స్టేడియం నిర్మిస్తామని చెప్పి రెండేళ్ల క్రితం ఆడిటోరియాన్ని కూల్చివేశారు. ఆ తరువాత ఇండోర్ స్టేడియం నిర్మాణం మరుగునపడింది. దీంతో అప్పటివరకు ఇండోర్ ఆటలు ఆడుకునేందుకు ఉన్న భవనం కూడా లేకుండా పోయింది.

# పందిరిసాగుతో లాభాలు



నంగునూరు : తక్కువ నీటితో ఎక్కువ పంట సాగుచేస్తూ అధిక దిగుబడి పొందేందుకు పందిరిసాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఈ విధానం ద్వారా కూరగాయలను సాగు చేయడంలో నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామం ముందు వరుసలో ఉంది. మండలవ్యాప్తంగా చాలామంది రైతులు వరిపైనే దృష్టిసారిస్తే వెంకటాపూర్ గ్రామరైతులు మాత్రం వివిధ రకాల కూరగాయలు సాగుచేస్తూ లాభాలు గడిస్తున్నారు. ప్రస్తుత సీజన్‌లో ఆకుకూరలు టమాటా పండిస్తే వడగండ్ల వర్షంతో దెబ్బతినే అవకాశం ఉండడంతో సొరకాయ, బీరకాయ, కాకరకాయ సాగుచేస్తూ లాభాలు పొందుతున్నారు. పందిరిసాగుతో వడగండ్లు, గాలివాన నుంచి తట్టుకుని పంట ఉత్పత్తులు వస్తున్నాయని రైతులు చెబుతున్నారు. డ్రిప్ విధానంలో కూరగాయలు సాగు చేయడం వల్ల రైతులకు నీటి పొదుపుతో పాటు ఆదాయం కూడా ఎక్కువగా వస్తుంది. వరి,ఇతర పంటలకు నీరు ఎక్కువగా అవసరం. ఎకరం వరికి అవసరమైన నీరు..అదే కూరగాయల పంటలకు నాలుగెకరాలకు సరిపోతుంది. ప్రతీ రోజు కూరగాయలను మార్కెటింగ్ చేయడంతో లాభాలు సైతం ఎక్కువగా ఉన్నాయి. వెంకటాపూర్‌లో 520 మంది రైతులు వివిధ పంటలు, తోటలను సాగుచేస్తున్నారు. అందులో 30 ఎకరాల వరకు మామిడి తోట, మరో 32 ఎకరాల్లో నీలగిరి తోట, 400 ఎకరాల్లో వరి, 196 ఎకరాల్లో కూరగాయల పంటలు సాగుచేస్తున్నారు. అధిక ఆదాయానిచ్చే పందిరిసాగు 30 ఎకరాల్లో సాగుచేస్తున్నారు. పందిరిసాగులో భాగంగా సోర, కాకర, బీరకాయలు పండిస్తున్నారు.

# అదనపు రుణాల కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలి

సిద్దిపేట : జిల్లాలోని రైతులందరూ వారి ప్రైవేట్ అప్పులు తీర్చుకోడానికి పంట రుణాలకు అదనంగా రుణాలు మంజూరు చేయమని సంబంధిత బ్యాంకు ల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు మారెడ్డి రామలింగారెడ్డి సూచించారు. సిద్దిపేటలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు బ్యాంకుల నుంచి సరిపోను రుణాలు లభించక, ప్రైవేట్ అప్పుల బారిన పడి అధిక వడ్డీభారంతో నష్టపోతున్నారన్నారు. రైతులు వారి ప్రైవేట్ అప్పులు తీర్చుకోడానికి, పంట రుణాలకు అదనంగా రుణమార్పిడి రుణాలు మంజూరు చేయమని సంబంధిత బ్యాంకుల్లో వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ అప్పుల బారిన పడిన రైతులకు మొదటి ప్రాధాన్యతలో భాగంగా దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాలు ఇచ్చిందన్నారు. మన రాష్ట్రంలో ఒక్క బ్యాంక్ కూడా ఇలాంటి రుణమార్పిడి రుణాలు మంజూరు చేయలేదన్నా రు. రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరిరావు రాష్ట్ర హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం 269/2018 వేసి అవుసరమున్న రైతులందరికీ రుణాలు మంజూరు చేసే విధంగా ఉత్తర్వులు పొందారని తెలిపారు. ఇలాంటి రుణ మార్పిడి రుణాలు అవుసరమున్న జిల్లా రైతులందరూ వారి సంబంధిత బ్యాంకుల్లో వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, నర్సయ్య, లక్ష్మయ్య, చంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## రేషన్ షాపులకు

## నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలి

మెదక్, : మండలస్థాయి స్టాక్ పాయింట్ల ద్వారా చౌకధరల దుకాణాలకు సరఫరా చేసే బియ్యం నాణ్యమైనదిగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ సూచించారు.కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసతో కలిసి మండలస్థాయి గోదాం ఇన్‌చార్జిలు, పౌర సరఫరాల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలోని 7మండలస్థాయి స్టాక్ పాయింట్ల ద్వారా రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా జరుగుతుందని, అందువల్ల స్టాక్ పాయింట్లలో నాణ్యమైన బియ్యాన్ని నిల్వ ఉంచాలని సూచించారు. ప్రతీ రికార్డు, అకౌంట్లను సక్రమంగా నిర్వహించాలని, నిల్వ స్టాక్‌కు సంబంధించి రిజిస్టర్‌లో ఎలాంటి తేడా రాకుండా చూడాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియ ముగిసే వరకు కొనుగోలు కేంద్రాల్లో గోనెసంచుల కొరత లేకుండా చూడాలన్నారు. గోదాముల్లో పని చేసే సిబ్బందికి, హమాలీలకు సత్వరమే డబ్బు చెల్లింపులు చేయాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ కిషోర్, సాధిక్, స్టాక్ పాయింట్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

# వాడివేడిగా పలాస కౌన్సిల్ సమావేశం..!



పలాస : పలాస మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశం హాట్ హాట్ గా జరిగింది. అధికార, ప్రతిపక్ష పార్టీల కౌన్సిలర్ లు ప్రశ్నలతో కౌన్సిల్ సమావేశం దద్దరిల్లింది. అధికార పార్టీ నాయకులు అభివృద్ధి పై ప్రశ్నించడం, అవసరమైతే కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తానని చెప్పడం, చైర్మన్ తో పాటు అధికారులను నిలదీయడం చర్చనీయాసంగా మారింది. పలాస మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశం జరిగింది. అధికార పార్టీకి చెందిన రెండో వార్డు కౌన్సిలర్ బడగల సుజాత మాట్లాడుతూ గత రెండేళ్లుగా చెప్పిన ఒక్క సమస్య కూడా పరిష్కారం చేయడం లేదని, అటువంటప్పుడు కౌన్సిల్ సమావేశానికి ఎందుకు రావాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సూది కొండ, నెమలి నారాయణ పురం, కోసంగి పురం ప్రాంతాల్లో ఏమైనా అభివృద్ధి పనులు చేసారంటూ అధికారులను నిలదీశారు. వచ్చే నెల సమావేశం లోపు పనులు చేయకపోతే తన కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తానని కౌన్సిల్ సమావేశంలో కుండబద్దలు కొట్టారు. 31 వార్డ్ కౌన్సిలర్ జోగ సతీష్ మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ గా ఉన్నప్పటికీ వార్డులో పిడికెడు సిమెంట్ వేసి ఒక్క అభివృద్ధి పనినైనా చేసారంటూ అధికారులను నిలదీశారు. తాగునీరు, రోడ్లు, కాలువలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీంతో వార్డులో తిరగలేక పోతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. 19 వార్డ్ కౌన్సిలర్ శిష్టి బృందావతి మాట్లాడుతూ వార్డ్ పరిధిలో ఏమి అభివృద్ధి పనులు చేశారని ప్రశ్నించారు. రోడ్డు, కాలువలు, తాగునీటి సమస్యతో వార్డు ప్రజలు అల్లాడి పోతున్నారన్నారు. టిడిపి కౌన్సిలర్ లు గురిటి సూర్యనారాయణ, జోగ మల్లి, డొక్కరి తులసి, అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ లు దువ్వాడ శ్రీకాంత్, జోగ సతీష్, బోర చంద్రకళ, మాట్లాడుతూ వార్డుల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని చెబుతున్న ఎందుకు పట్టించుకోవడం లేదని అధికారులను నిలదీశారు. ఐదు రోజులకు ఒకసారి నీరు సరఫరా చేస్తే ఎలా అని ప్రశ్నించారు. పవర్ బోరులు మంజూరై ఏడాదిన్నర కావస్తున్న ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ ద్వారా నీరు సరఫరా చేయాల్సినప్పటికీ అరకొరగా ఎందుకు సరఫరా చేస్తున్నారని అధికారులను నిలదీశారు. దీని పై చైర్మన్ బల్ల గిరిబాబు స్పందిస్తూ ప్రతీ వార్డుకు తాగునీరు సరఫరా చేసే విధంగా నేటి నుంచే అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.వైస్ చైర్మన్ బి కృష్ణారావు మాట్లాడుతూ మున్సిపాలిటీ అంతటికీ ఒకే మంచి ట్యాంకు ఉన్నప్పుడు చైర్మన్ వార్డులో ప్రైవేట్ వ్యక్తుల ఇల్ల నిర్మాణానికి నీటిని ఎలా సరఫరా చేస్తారంటూ ప్రశ్నించారు. అందుకు నా వద్ద సాక్ష్యం ఉందని కౌన్సిల్ సమావేశంలో సెల్ ఫోన్ లో చూపించారు. తన వార్డుకు నీటి ట్యాంకు ద్వారా నీటిని సరఫరా చేయాలని అడిగితే డ్రైవర్ నా వద్ద డబ్బులు లేవని చెబితే ఫోన్ ఫే చేసి వార్డ్ ప్రజలకు తాగునీరు సరఫరా చేయించు కుంటున్నాని చెప్పారు. కౌన్సిలర్ వజ్జ బాబురావు మాట్లాడుతూ కణితి విశ్వనాథం ఇంటి వద్ద కల్వర్టు పాడైందని, ఎస్ఆర్ షాపింగ్ మాల్ సమీపంలో రోడ్డుపై రంధ్రం ఏర్పడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కౌన్సిలర్ గుజ్జు జోగారావు మాట్లాడుతూ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న శానిటేషన్, వాహన డ్రైవర్లకు ప్రతి నెల జీతాలు ఎందుకు చెల్లించడం లేదని అధికారులను ప్రశ్నించారు. తక్షణమే పెండింగ్లో ఉన్న జీతాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. దుర్గా శంకర్ పండ మాట్లాడుతూ మున్సిపాలిటీలో వీధి దీపాలు సక్రమంగా వెలగనప్పుడు ఈఈఎస్ఎల్ సంస్థకు ఎందుకు డబ్బులు చెల్లిస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. కాశీబుగ్గ స్మశాన వాటిక అధ్వానంగా ఉందని రూ. 20 లక్షల వ్యయంతో అభివృద్ధి చేయాలని కోరారు. కౌన్సిలర్ సవర సోమేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపాలిటీ అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా నిర్మాణాలు జరుగుతున్నాయని కౌన్సిల్ దృష్టికి తీసుకువెళ్లగా చైర్మన్ బల్ల గిరిబాబు మున్సిపందిస్తూ అనుమతులు లేకుండా ఇల్ల నిర్మాణాలు చేపడితే పనులు నిలిపి తో పాటు వారికి కేసులు నమోదు చేసి నోటి సేవ్వాలని కమిషనర్ సీతారాంకు ఆదేశాలు జారీ చేశారు. ముందుగా డాక్టర్ మాజీ ఎంపీ కణితి విశ్వనాథం మృతికి సంతాపం తెలిపారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. సమావేశంలో ఇన్చార్జి కమిషనర్ సీతారాం మున్సిపల్ ఏఈ అవినాష్ కౌన్సిలర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేయాలి



ఆదోని:పట్టణంలోని ఫరిస్సా మొహల్లా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేయాలని ఆ వార్డు కౌన్సిలర్ సైదాన్‌బీ ఆందోళన వ్యక్తం చేశారు. ఛైర్మన్ బోయ శాంత అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. కౌన్సిలర్లు ఎవరూ సమస్యలపై ప్రశ్నించక పోగా కేవలం వైసిపికి చెందిన ఫరిసా మొహల్లా కౌన్సిలర్ సైదాన్‌బీ, టిడిపి కౌన్సిలర్ పార్వతిలు ప్రశ్నించారు. ఫరిసా మోహల్లాలో తాగునీరు సమస్య తీవ్రంగా ఉందని, ప్రతిసారీ కౌన్సిల్‌లో విన్నవిస్తున్నా మని, ఎందుకు పట్టించుకోవడం లేదని ఆమె ప్రశ్నించారు. ఇందుకు మున్సిపల్ ఎఇ మాట్లాడుతూ... వచ్చే కౌన్సిల్ సమావేశం నాటికి సమస్యను పరిష్కరిస్తామని హామీఇచ్చారు. 1వ వార్డులో డ్రైయినేజీలు నిర్మించాలని కౌన్సిలర్ పార్వతి కోరారు. ఇంటింటికి చెత్త సేకరణ చేస్తున్నా పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ చెత్త అలాగే ఉందని తెలిపారు. సంపూర్ణ పరిశుభ్రత ఎక్కడా అని, చెత్త సేకరణకు డబ్బులు ఎందుకు ఇవ్వాలని ప్రజలు తమను ప్రశ్నిస్తున్నారని కౌన్సిలర్ బాలాజీ అధికారులకు వివరిం చారు. చెత్త ఇవ్వడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఇంటింటి వద్దకు ఆటోలు వెళ్తున్నా చెత్త ఎందుకు ఇవ్వడం లేదని, కౌన్సిలర్లు కూడా సహకరించాలని కమిషనర్ రఘునాథ్ రెడ్డి కోరారు. కేవలం రెండు ప్రశ్నలతో కౌన్సిల్ సమావేశం ముగిసింది. కౌన్సిలర్లు ఎవరూ సమస్యలు లేవనెత్తడం లేదు. కౌన్సిలర్లు రఘునాథ్ రెడ్డి, సందీప్ రెడ్డి, మున్సిపల్ ఇంజినీర్ నాగభూషణం రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ హరినాథ్ ఉన్నారు.

# బిజెపి ప్రజాపక్షమా... కార్పొరేట్ల పక్షమా?



బలిజిపేట : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలు ప్రజల పక్షాన ఉన్నాయో, కార్పొరేట్ దోపిడీదారులకు రక్షణగా ఉన్నాయానని సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు ప్రశ్నించారు. సిపిఎం ప్రచారభేరి కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో ముగింపు సమావేశం బొద్దాన భానుమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో వేణు మాట్లాడుతూ సిపిఎం-సిపిఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా బిజెపి హటావో దేశ్ కి బచావో అనే నినాదంతో ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి నుంచి ఈనెల వరకు ప్రచారభేరి సభలు జరుగుతున్నాయన్నారు. బిజెపి అధికారానికి వచ్చి 9ఏళ్లు అవుతున్నా ఆ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలు రైతులకు, కార్మికులకు, ప్రజలకు, దళిత, గిరిజన మహిళలకు ఎటువంటి ఉపయోగం లేదని అన్నారు. ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని, పైగా బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువులు, పెట్రోల్, డీజిల్ ధరలు అమాంతంగా పెంచేశారన్నారు. ఒకే దేశం, ఒకే మతం, ఒకే పన్ను విధానంతో దేశ ప్రజలను ప్రభుత్వ సంస్థలను, ప్రకృతి సంపదను అదానీ, అంబానీ లాంటి కార్పొరేటు శక్తులకు ధారాదత్తం చేస్తుందని అన్నారు.

ఎన్నికల ముందు నరేంద్ర మోడీ ఇచ్చిన హామీల్లో ఏదీ అమలు కాలేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హౌదా, ప్రత్యేక ప్యాకేజీ, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంతగనులు, రామయ్యపట్నం పోర్టు నిర్మాణం, రాయలసీమ స్టీల్ ప్లాంట్, గిరిజన యూనివర్సిటీలు తదితర విభజన హామీలు అమలు చేయలేదన్నారు. పోలవరానికి జాతీయ హౌదా లేదని, నిధులు కూడా లేవని, నిరుద్యోగ సమస్య పరిష్కారం కాకపోగా లక్షలాది మంది నిరుద్యోగులు, ఉద్యోగాలు లేక పొట్టచేత పట్టుకుని ఉపాధి కోసం రోడ్ల మీద తిరుగుతున్నా రని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేయడం లేదని, దళిత, గిరిజన మహిళలపై దాడులు, హత్యలు, అత్యా చారాలు జరుగు తున్నా వాటిపై స్పందించడం లేదని అన్నారు.


# ప్రచార భేరి సభను జయప్రదం చేయండి

ఆదోనిరూరల్ :కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో జరిగే ప్రచార భేరి సభను జయప్రదం చేయాలని నాయకులు కోరారు. స్థానిక సుందరయ్య భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ, సిపిఎం మండల కార్యదర్శులు బసాపురం గోపాల్, లింగన్న, పట్టణ కార్యదర్శులు లక్ష్మన్న, సుదర్శన్ మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు అందరమూ కలిసి ముందడుగు వేద్దామని కోరారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలను ఎండగట్టి ఇంటికి సాగనంపుదామని తెలిపారు. రాజ్యాంగ విలువలను కాపాడుకుందామని కోరారు. జరిగే సభకు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, అజరు బాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పిఎస్.రాధాకృష్ణ, వెంకటేశులు హాజరవుతారని తెలిపారు. సిపిఎం నాయకులు గోపాల్, సిపిఐ నాయకులు అంజిత్ గౌడ్, రమేష్ పాల్గొన్నారు.



## రూ.18.47 కోట్లతో

# అభివృద్ధి పనులకు ఆమోదం



విజయనగరం : నగరంలో తాగునీటి సరఫరాపై అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య విమర్శ ప్రతివిమర్శలు చోటు చేసుకున్నాయి. మరోవైపు 30 అంశాలలో రూ.18.47 కోట్లతో అభివృద్ధి పనుల కు ఆమోదం తెలిపారు. మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతన నగరపాలక సంస్థ కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. అంశాల వారీగా ప్రస్తావన జరుగుతున్న సమయంలో ప్రతిపక్ష సభ్యులు కర్రోతు రాధామణి మాట్లాడుతూ నగరంలో తాగునీటి ఎద్దడి నెలకొన్న నేపథ్యంలో తీసుకున్న చర్యలు, తాగునీటి ప్రాజెక్టుల విషయమై సమావేశంలో వివరించాలని అధికారులను కోరారు. దీంతో సభ ఒక్కసారిగా వేడెక్కింది. ప్రతిపక్ష సభ్యురాలి ప్రశ్నలకు స్పందిస్తూ అధికారపక్ష సభ్యులు ధ్వజమెత్తారు. తాగునీటి పంపిణీ విషయమై టిడిపి సభ్యులకు మాట్లాడే హక్కే లేదని 15వ డివిజన్ కార్పొరేటర్ అల్లు చాణక్య అన్నారు. గతంలో ప్రభుత్వంలో తాగునీటి ఇబ్బందులతో అల్లాడిన ప్రజలు 2 వేల ఖాళీ బిందెలతో కార్యాలయం ముందు ధర్నా చేసిన విషయాన్ని మర్చిపోయారా అని ప్రశ్నించారు. రూ.200కే కుళాయి కనెక్షన్లు ఇప్పిస్తామని ఖాళీ గొట్టాలను విడిచిపెట్టిన చరిత్ర టిడిపిదని విమర్శించారు. నగరంలో రోజు విడిచి రోజు నీటి పంపిణీ జరగటంలేదని నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తాననిసవాల్ విసిరారు. ఇఇ కె.శ్రీనివాసరావు సమాధానం ఇస్తూ అమృత పథకం కింద అనేక వాటర్ ట్యాంకులను నిర్మించామని, నీటి పంపిణీ కెపాసిటీని పెంచి రోజు విడిచి రోజు నగరమంతా నీటిని పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కోఆప్షన్ సభ్యులు ఆసపు వేణు మాట్లాడుతూ నగరంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కమిషనర్ ఆర్ శ్రీరాములు నాయుడు మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యుల సహకారం, సిబ్బంది కృషి ఫలితంగా నగరం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటివరకు రూ.35 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, వచ్చే ఆర్థిక సంవత్సరంలో రూ.45 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ దాసన్నపేట డంపింగ్ యార్డు నుంచి ఫోర్ట్ సిటీ స్కూల్ మీదుగా జమ్ము వరకు 100, 80 అడుగుల రోడ్డు రూ.4 కోట్లతో, అర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి కనపాక, అయ్యన్న పేట, పాల్ నగర్ వరకు 80 అడుగులు రోడ్డు విస్తరణకు రూ.2.85 కోట్లతో అభివద్ధి చేసేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అనంతరం జరిగిన అత్యవసర సమావేశంలో 11 అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారు. పలు డివిజన్లలో 55 రోడ్డు, కల్వర్టు,కాలువ పనులకు రూ. 4.60 కోట్లతో ఆమోదం తెలిపారు. సమావేశంలో డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, రేవతి దేవి, ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్, సహాయ కమిషనర్ ప్రసాదరావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# మాతా, శిశు మరణాల నివారణే లక్ష్యం



కలెక్టరేట్ : మాతా, శిశు మరణాల నివారణే లక్ష్యంగా సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.జగన్నాథరావు సూచించారు. స్థానిక ఐటిడిఎ గిరిమిత్ర సమావేశ మందిరంలో వైద్య, ఆరోగ్య శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ సూపర్ వైజర్లు, సిడిపిఒలకు నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గర్భిణీగా నమోదైనప్పటి నుంచి ప్రసవమయ్యేంత వరకు అన్ని వైద్య పరీక్షలు, ఆరోగ్య తనిఖీలు సక్రమంగా జరిగేలా పూర్తి స్థాయిలో ఆరోగ్య పర్యవేక్షణ చేపట్టాలన్నారు. గర్భిణీలను త్వరితగతిన గుర్తించి నమోదు చేయాలని, అందుకు అవసరమైన పరీక్షల కిట్లు అన్ని గ్రామాల్లో వైద్య సిబ్బంది వద్ద అందుబాటులో ఉండాలని అన్నారు. తద్వారా హై రిస్క్ గర్భిణులను త్వరగా గుర్తించి అందుకు కారణమైన నివారణ చర్యలు వెంటనే చేపట్టి పర్యవేక్షణ చేయాలన్నారు. రక్తహీనత గుర్తించిన గర్భిణీలకు హిమోగ్లోబిన్ శాతం సాధారణ స్థితికి చేరే వరకు అవసరమైన చర్యలు చేపట్టాలని, వివరాలను ఎప్పటికప్పుడు మాతాశిశు సంరక్షణ కార్డులో నమోదు చేయాలన్నారు. గిరి శిఖర గ్రామాలు, రవాణా సదుపాయం లేని ప్రాంతాల్లో గర్భిణులను, హైరిస్క్ గర్భిణులను ముందస్తుగానే బర్త్ ప్లానింగ్ చేసి, ప్రసవానికి వారానికి ముందుగానే సంబంధిత రిఫరల్ ఆసుపత్రి, గర్భిణీల వసతి కేంద్రాల్లో చేర్చాలని చేయాలని సూచించారు. బాలింత, శిశు ఆరోగ్య సంరక్షణ చర్యలు చేపట్టాలని, నవజాత శిశువులను తరుచు పర్యవేక్షణ చేసి శ్వాసకోశ సంబంధమైన వ్యాధులు గుర్తించడం, బిడ్డ తల్లిపాలు సరిగ్గా తీసుకుం టున్నదీ లేనిదీ, బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి అవసరమైన చికిత్స వెంటనే అందజేస్తామని, మూఢ నమ్మకాలపై అవగాహన తదితర చర్యల ద్వారా శిశు మరణాలను తగ్గించవచ్చని సూచించారు. ఐసిడిఎస్ పీడీ కె.విజయగౌరి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందజేస్తున్న పోషకాహారం ఆవశ్యకతను వారికి వివరించాలని, రక్తహీనత నివారణకు ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు, డిప్యూటీ డిఎంహెచ్ఒ జివి రమణ, ప్రోగ్రాం అధికారి డాక్టర్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలు అనేకం.. కూల్చివేతలు స్వల్పం



మంచిర్యాల:మంచిర్యాల జిల్లాలో లే అవుట్ లేకుండా అనేక వెంచర్లు వెలుస్తున్నాయి. పురపాలక చట్టం 2019లోని 172 (16) ప్రకారం ఇలాంటి కొత్త ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేయరాదు. ఈ చట్టంలోని నిబంధనలు అడ్డు వస్తుండటంతో అక్రమార్కులు కొత్తదార్లు వెదుకుతున్నారు. ముందుగా రెండు, మూడు గుంటల వ్యవసాయ భూమి కింద వెంచర్లను విడగొట్టి ముందుగా ధరణి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తున్నారు. ఆ తర్వాత నాలా కింద మార్పు చేసుకుని, మరోసారి రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకుని టీఎస్ బీపాస్ పోర్టల్ నుంచి అనుమతి కోరుతున్నారు. ఈ తరహాలో మంచిర్యాల, నస్పూర్, క్యాతన్‌పల్లి, బెల్లంపల్లి పురపాలికల పరిధిలోని శివారు గ్రామాల్లో అక్రమ లే అవుట్లు ఏర్పాటవుతున్నాయి. వీటిపై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఆయా పురపాలక సంఘాల కమిషనర్లు కొత్తప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేయరాదంటూ మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్‌కు లేఖలు రాశారు. దీంతో నాలుగైదు రోజుల కింద నుంచి కొత్త రిజిస్ట్రేషన్లు నిలిచి పోయాయి. . నస్పూర్ పట్టణంలో జిల్లా పాలనాధికారి కార్యాలయం నిర్మిస్తుండగా, జిల్లా కోర్టు తదితర ఇతర ముఖ్యమైన భవనాలు ఇక్కడే ఏర్పాటు చేయనున్నారు. మంచిర్యాల పట్టణశివారు ప్రాంతాల్లో ఖాళీ స్థలాలకు కొరత ఉండటంతో, స్థిరాస్తి వ్యాపారుల కన్ను ప్రధానంగా నస్పూర్‌పైనే ఉంది. నెల, రెండు నెలల వ్యవధిలోనే దాదాపు పదికిపైగా అక్రమ వెంచర్లు వెలిశాయి. అనుమతులు లేకుండా వెలిసే ఈ వెంచర్లలో స్థలాలు కొనుగోలు చేస్తే, కొనుగోలుదారులు నష్టపోవాల్సి ఉంటుంది. అయినా అక్రమార్కులు తమ దందాను కొనసాగిస్తున్నారు. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. పురపాలికలోని ఒక సర్వే నంబరులో గృహ నిర్మాణం అనుమతి కోసం టీఎస్ బీపాస్‌లో అర్హుడైన ఒక మాజీ కార్మికుడు దరఖాస్తు చేసుకున్నారు. అభ్యంతరాలు లేకున్నా.. మున్సిపల్ అధికారి ఒకరు సర్వే నంబరుపై కోర్టు కేసు ఉందని తాత్సారం చేశారు. వాస్తవానికి ఆ సర్వే నంబరులోని మొత్తం భూమిలో 1.27 ఎకరాల భూమితోపాటు, మరో ప్లాటుపై కేసు ఉంది. దీన్ని సాకుగా చూపి ఆ అధికారి మామూలు స్వీకరించాకగానీ అనుమతి ఇవ్వలేదు. అనుమతులు ఇవ్వాల్సిన వాటికి ఇవ్వని అధికారులు, అక్రమ నిర్మాణాలను ఎలా వదిలేస్తున్నారో చెప్పడానికి పై ఉదాహరణ ఒక్కటి చాలు.

# తాగునీటి సరఫరాపై మాటకు మాట

విజయనగరం : నగరంలో తాగునీటి సరఫరా పై అధికార,ప్రతిపక్ష సభ్యురాలు మధ్య విమర్శ ప్రతివిమర్శలు వేదికగా కౌన్సిల్ సమావేశం నిలిచింది. మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతన నగరపాలక సంస్థ సమావేశం మందిరంలో కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 32 అంశాలు పొందుపరచుగా రెండు అంశాలకు సభ వాయిదా వేయగా, మిగిలిన 30 అంశాలకు ఆమోదం లభించింది. అనంతరం జరిగిన అత్య వసర సమావేశంలో 11 అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారు. అంశాల వారీగా ప్రస్తావన జరుగుతున్న సమయంలో ప్రతిపక్ష సభ్యురాలు కర్రోతు రాధామణి మాట్లాడుతూ తాగునీటి ప్రాజెక్టులను ఏర్పాటు చేశారా అంటూ ప్రశ్నించారు. తాగునీటి ప్రాజెక్టుల విషయమై సమావేశంలో వివ రించాలని అధికారులను కోరారు. దీంతో సభ ఒక్కసారిగా వేడెక్కింది. ప్రతిపక్ష సభ్యురాలు ప్రశ్నలకు స్పందిస్తూ అధికారపక్ష సభ్యులు ధ్వజమెత్తారు. తాగునీటి పంపిణీ విషయమై తెలుగుదేశం పార్టీ సభ్యులకు మాట్లాడే హక్కే లేదని 15వ డివిజన్ కార్పొరేటర్ అల్లు చాణక్య అన్నారు. గతంలో ప్రభుత్వంలో తాగునీటి ఇబ్బందులతో అల్లాడిన ప్రజలు 2 వేల ఖాళీ బిందులతో కార్యాలయం ముందు ధర్నా చేసిన విషయాన్ని మర్చిపోయారా అని ప్రశ్నించారు. మసిపూసి మారేడు కాయ చేసే విధంగా 200 రూపాయల కుళాయిలు కనెక్షన్లు ఇప్పిస్తామని ఖాళీ గొట్టాలని విడిచిపెట్టిన చరిత్ర తెలుగుదేశం దేనిని విమర్శించారు. నగరంలో రోజు విడిచి రోజు నీటి పంపిణీ జరగటంలేదని నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని మరో కార్పొరేటర్ సుంకరి నారాయణస్వామి సవాల్ విసిరారు. బీసీ కాలనీలో తాగునీటికి ఎన్నో ఇక్కట్లు ఎదుర్కొనే ప్రజలు ప్రస్తుతం హాయిగా మంచినీటిని పొందుతున్నారని 37 వ డివిజన్ కార్పొరేటర్ కడియాల రామకృష్ణ అన్నారు. తాగునీటి విషయమై తెలుగుదేశం పార్టీ సభ్యులు ఆత్మ విమర్శ చేసుకోవాలని 21వ డివిజన్ కార్పొరేటర్ తవిటి రాజు అన్నారు. నాడు తెలుగుదేశం పార్టీ హయాంలో ఏర్పాటు చేసిన నీటి పథకాలు తప్ప ఒక్కటి కొత్త ప్రోజెక్ట్ నిర్మించ లేని వైసిపి నాయకులు టిడిపి నీ విమర్శించే హక్కు లేదన్నారు. నేడు నగరంలో ప్రజలకు నీరు అందుతుంది అంటే అది టిడిపి కృషి అన్నారు.నగరంలో నీటి పంపిణీ విషయమై ఈఈ కే. శ్రీనివాసరావు సమాధానం ఇస్తూ అమృత పథకం కింద అనేక వాటర్ ట్యాంకులను నిర్మించడం జరిగిందన్నారు. నీటి పంపిణీ కెపాసిటీని పెంచి రోజి విడిచి రోజు నగరమంతా నీటిని పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కోఆప్షన్ సభ్యులు ఆసపు వేణు మాట్లాడుతూ నగరంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.కమిషనర్ ఆర్ శ్రీరాములు నాయుడు మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి స్వీయ పర్యవేక్షణలో నగరాభివృద్ధి సరవేగంగా సాగుతుందన్నారు. కౌన్సిల్ సభ్యుల సహకారం, సిబ్బంది కృషి ఫలితంగా నగరం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. సుందరీకరణ పనులు, జంక్షన్ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, మాలిక సదుపాయాల కల్పన వంటివి సాగుతున్నాయన్నారు. ఇప్పటివరకు 35 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని వచ్చే ఆర్థిక సంవత్సరం లో 45 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. సమిష్టి కృషి ఫలితంగా నగరంలో గణనీయమైన అభివృద్ధి జరుగుతుందన్నారు.మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ సాధారణ సమావేశంలో 30 అంశాలలో 18.47 కోట్లతో అభివృద్ధి పనులు కు ఆమోదం తెలిపారు.వాటిలో ప్రధానంగా దాసన్నపేట డంపింగ్ యార్డు నుంచి ఫోర్ట్ సిటీ స్కూల్ మీదుగా 100,80 అడుగులు రోడ్డు రూ.4 కోట్లతో, అర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి కనపాక,అయ్యన్న పేట, పాల్ నగర్ వరకు 80 అడుగులు రోడ్డు విస్తరణకు రూ.2.85 కోట్లతో అభివృద్ధి చేసేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.వీటితో పాటు వెంకటలక్ష్మి హాల్ నుంచి కలెక్టరేట్ రోడ్డు విస్తరణలో 14 ఇళ్ళ కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించేందుకు ,వివిధ అభివృద్ధి పనులు కు ఆమోదం తెలిపింది.



# అనుమతుల్లేకున్నా సీబీఎస్ఈ బోధన

మంచిర్యాల: మందమర్రి మండలంలోని గ్రీన్‌వుడ్ హైస్కూల్‌లో అనుమతుల్లేకున్నా తరగతులు నిర్వహిస్తున్నారని తల్లిదండ్రులు ఆందోళన బాట పట్టారు. ఈ విషయమై జిల్లా విద్యాశాఖాధికారులతో పాటు వరంగల్‌లోని రీజనల్ జాయింట్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆర్‌జేడీ స్కూల్ యాజమాన్యానికి ఈ నెల 1న షోకాజ్ నోటీసు జారీ చేశారు. 2022-23 విద్యా సంవత్సరానికి సీబీఎస్ఈ/స్టేట్ ఇంటిగ్రే టెడ్ కరికులం పేరిట గ్రీన్‌వుడ్ హైస్కూల్‌ను ప్రారంభిం చారు. హైస్కూల్‌లో 1 నుంచి 10వ తరగతి వరకు రాష్ట్ర పాఠ్య ప్రణాళిక ప్రకారం బోధించేందుకు తెలంగాణ విద్యా శాఖ అనుమతులు మంజూరు చేసింది. సీబీఎస్ఈ అను మతుల కోసం తెలంగాణ ప్రభుత్వానికి దరఖాస్తు చేసు కోగా నిరభ్యంతర సర్టిఫికెట్‌ను జారీ చేసింది. ఇప్పటి వరకు సీబీఎస్ఈ అనుమతులు మంజూరు కాలేదు. కేవలం తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన నో ఆబెక్షన్ సర్టిఫికెట్ అధారంగానే స్కూల్ యాజమాన్యం సీబీఎస్ఈ కోర్సులో అడ్మిషన్లు సేకరించింది. గ్రీన్‌వుడ్ పాఠశాలకు సీబీఎస్ఈ అనుమతులు ఉన్నాయనే నమ్మకంతో జిల్లాలోని వివిధ సెంట్రల్ సిలబస్ అమలు చేసే స్కూళ్ల విద్యార్థులు అందులో చేరారు. తీరా గ్రీన్‌వుడ్‌లో సొంత సిలబస్ అమలు చేయడంతో వారంతా నష్టపోవలసిన పరిస్థితు లు నెలకొన్నాయి. ముఖ్యంగా తొమ్మిదో తరగతి సీబీఎస్ఈ చదివిన విద్యార్థులు మాత్రమే పదో తరగతిలో సెంట్రల్ సిలబస్‌లో విద్యను



అభ్యసించేందుకు అర్హులు. గతంలో 8వ తరగతి వరకు సీబీఎస్ఈలో చదివి గ్రీన్‌వుడ్‌లో 9వ తరగతి స్టేట్ సిలబస్ చదివితే పదో క్లాసు కూడా స్టేట్ బోర్డు పరీక్షలే రాయాల్సి ఉంటుంది. పాఠశాల ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే 600 మంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చిన యాజమాన్యం వారి నుంచి సీబీఎస్ఈ సిలబస్ పేరుతో లక్షల్లో ఫీజులు వసూలు చేసింది. ఒకటో తరగతికి ఏడాదికి రూ.38వేలు వసూలు చేయగా, తొమ్మిదో తరగతి విద్యార్థుల నుంచి రూ.57 వేలు, రిజిస్ట్రేషన్ కింద మరో రూ.10,500 అదనంగా వసూలు చేసింది. సీబీఎస్ఈ బోధన ఎన్‌సీఈఆర్‌టీ (నేష నల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్) పుస్తకాల ఆధారంగా జరగాలి. ఈ శిక్షణ ఆధారంగానే నీట్, జేఈఈ పరీక్షల సిలబస్ ఆధారపడి ఉంటుంది.

# పథకాలతో బీఆర్ఎస్ కార్యకర్తలకే లబ్ధి:టీడీపీ




రామకృష్ణాపూర్, ఏప్రిల్ 28: ప్రభుత్వ సంక్షేమ పథకా లన్నీ బీఆర్ఎస్ కార్యకర్తల కోసమేనని పెద్దపల్లి పార్లమెం ట్ టీడీపీ అధ్యక్షుడు సంజయ్ కుమార్ అన్నారు.పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. చెన్నూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయా లని డిమాండ్ చేశారు. క్యాతన్‌పల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మా ణం పదేళ్ళుగా కొనసాగడం సిగ్గుచేటన్నారు. రామకృష్ణా పూర్ ప్రజలకు ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు నెరవేర్చ కపోవడంపై ప్రజలు మండిపడతున్నారన్నారు. మిషన్ భగీరథ పేరుతో ఇప్పటి వరకు ఎన్ని ఇండ్లకు మంచి నీరు అందించారని, డబుల్ బెడ్‌రూం పథకం ఎంత మంది కార్యకర్తల కు ఇచ్చారో స్పష్టమైందన్నారు. అభివృద్ధి కోసం వేసిన శిలాఫల కాలు శిథిలమయ్యాయే తప్ప ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదన్నారు. అర్హులకు అందించా ల్సిన దళితబంధు కార్యకర్త లకు ఇస్తూ సంబురాలు జరుపుకుంటూ పల్లె పల్లె, వాడ వాడలా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకోవడం సిగ్గుచేటన్నారు. లాభాలలో ఉన్న సింగరేణిలో కార్మికులకు జీతాలు ఇచ్చేందుకు కూడా అప్పులు చేయాల్సిన పరిస్థితి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. పలువురు టీడీపీలో చేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు. మున్సిపాలిటీ ఇన్‌చార్జి వాసాల సంపత్, పట్టణ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ఎండి జలీల్, నాయకులు రాజేశ్వర్‌రావు, జక్కుల సమ్మయ్య, ఎండి షరీఫా, ముల్కల్ల లక్ష్మిరాజం, రాజిరెడ్డి, సురేందర్, పి సాయి, రంగనాథ్, రాజేష్, హరి, తదితరులు పాల్గొన్నారు

# దుకాణాల అప్పగింత ఎప్పుడు ?

గద్వాల : పట్టణంలోని మునిసిపల్ ఐడీఎస్ఎంటీ దుకాణాలకు ఈ ఏడాది జనవరి 24న అధికారులు బహిరంగ వేలం నిర్వహించారు. వేలంలో దుకాణాలు దక్కించుకొన్న వ్యాపారులకు ఇప్పటికీ వాటిని అప్పగించకపోవడంతో అసహనం వ్యక్తం అవుతోంది. ఈ దుకాణాల నిర్మాణాన్ని 1984లో ప్రారంభించగా రెండేళ్లలో పూరత్తయ్యింది. 1987 జనవరిలో వీటిని వేలం వేసి వ్యాపారులకు అప్పగించారు. నిబంధనల మేరకు నిర్ణీత గడువులోగా తిరిగి వేలం నిర్వహించక పోవడంతో విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఈ నేపథ్యంలో 36 ఏళ్ల తరువాత ఎట్టకేలకు అధికారులు ఈ ఏడాది జనవరి 24న బహిరంగ వేలానికి సిద్ధమయ్యారు. వివిధ బ్లాకుల్లోని 73 దుకాణాలకు వేలం నిర్వహించాల్సి ఉండగా, బిడ్డర్లు ముందుకు రాకపోవడంతో పది దుకాణాల వేలం వాయిదా వేశారు. మిగిలిన 63 దుకాణాలకు వేలం ప్రక్రియను పూర్తి చేశారు. అయితే దుకాణాలను వ్యాపారులకు అప్పగించడంలో అధికారు లకు న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యాయి. దీంతో దుకాణాలు దక్కించుకున్న వ్యాపారులు అసహనం వ్యక్తం చేస్తుండగా, దుకాణాల వేలం వాయిదా వేయా లని కొంతమంది వ్యాపారులు న్యాయస్థానాన్ని ఆశ్రయిం చారు. ఈ నేపథ్యంలో కోర్టు తీర్పు కోసం అధికారులు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. దుకాణాల వేలం సందర్భంగా, అప్పటికే వాటిలో వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వారి నుంచి అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. వేలంను ఆపి తమకు న్యాయం చేయాలంటూ కోర్టును ఆశ్రయించారు. వారి అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, వేలం నిర్వహించుకునేందుకు అధికారులకు అనుమతిస్తూనే, దుకాణాల అప్పగింత



మాత్రం న్యాయస్థానం ఇచ్చే తుది తీర్పు ఆధారంగా ఉండాలని సూచించింది. ఇదే విషయాన్ని వ్యాపారులకు వివరించిన అధికారులు, కోర్టు ఇచ్చే తీర్పు ఆధారంగానే దుకాణాల కేటాయింపు ఉం టుందని స్పష్టం చేశారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించిన వ్యాపారుల్లో కొందరు ముందుచూపుతో తాము ఉంటున్న దుకాణాల వేలంలో పాల్గొని తిరిగి దక్కించుకున్నారు. ఇలాంటి వారు తాము కేసు నుంచి విత్‌డ్రా కాగా, మరికొందరికి న్యాయస్థానం నుంచి కొంత ఊరట లభించడంతో పిటిషన్‌ను ఉప సంహరించుకున్నారు. మొత్తం వేలం జరిగిన 63 దుకాణాలపై 39 మంది కోర్టును ఆశ్రయించగా, వారిలో 23 మంది వ్యాజ్యం నుంచి వైదొలగగా, మిగిలిన వారు కేసును కొనసాగిస్తుండటం గమనార్హం. ఈ క్రమంలో మునిసిపల్ అధికారుల నుంచి పూర్తి వివరాలను సేకరించిన న్యాయస్థానం జూన్ నెలకు కేసు వాయిదా వేసి తుదితీర్పు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ క్రమంలో న్యాయస్థానం ఇచ్చే తీర్పు కోసం అధికారులు, వ్యాపారులు వేచి ఉండే పరిస్థితి అనివార్యమైంది.

## కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో

# నకిలీ విత్తనాలకు అడ్డుకట్ట

చింతలమానేపల్లి: రైతులను నకిలీ విత్తనాలు, ఎరువుల బారి నుంచి కాపాడేందుకు వ్యవసాయశాఖలో ప్రభుత్వం ఆన్‌లైన్ మేనేజ్‌మెంట్ సిస్టం(ఓఎల్ఎంఎస్)విధానం అమలుపై దృష్టి సారించింది. ప్రతీ ఏటా వ్యవసాయ సీజన్ ప్రారంభమైందంటే చాలు రైతులకు కష్టాలు మొదలవుతాయి. విత్తనాల కొనుగోలు మొదల్కొని పంట చేతికొచ్చి మార్కెట్లో విక్రయించే వరకు అడుగడు గున పలు కష్టనష్టాలను ఎదుర్కోవాల్సి వస్తోంది. రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని నకిలీ విత్తనాలు, ఎరువులు, మందులు అంటగట్టడంతో నష్టాల పాలవు తున్నారు. కంపెనీలు డీలర్లకు నాణ్యమైన విత్తనాలే అమ్ముతున్నాయా.. లేదా డీలర్లు సైతం రైతుల కు ఎటువంటి విత్తనాలు అమ్ముతున్నారు. ఏ రైతుకు అమ్ముతున్నారు. అనే విషయాన్ని గుర్తించేందుకు వ్యవసాయశాఖ కొత్త విధానాన్ని తీసుకువచ్చింది. ప్రత్యేక యాప్ ద్వారా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని నిర్ణయించి ఈ బాధ్యతను డీలర్లకు అప్పగించింది. ఏ కంపెనీ నుంచి ఏఏ విత్తనాలు కొనుగోలు చేశారనే వివరాలను ఖచ్చితంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించింది. రైతులకు విక్రయించిన విత్తనాల వివరాలు సైతం నమోదు చేయాల్సి ఉంటుంది. దీంతోపాటు ప్రతీనెల 5న వ్యవసాయశాఖ అధికారులు దుకాణాలను తనిఖీ చేస్తారు. ఆన్‌లైన్‌లో నమో దు చేసిన వివరాలకు దుకాణాల్లో ఉన్న నిల్వలు సరిగా ఉన్నాయో లేదో పరిశీ లించనున్నారు. వ్యవసాయశాఖ తీసుకున్న ఈ నిర్ణయంతో నకిలీ విత్తనాలు పంపిణీ చేసే కంపెనీలను గుర్తించనున్నారు. అనం తరం తగిన చర్యలు తీసుకోనున్నారు. జిల్లాలో వానాకాలం సీజన్‌లో సుమారుగా 4.5లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటల సాగు అవుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇందులో ప్రధానంగా వరి, పత్తి, కంది, సోయాబీన్ ఇతర పంటలు సాగవుతాయి. 70వేల క్వింటాళ్ల వరి, 40వేల మెట్రిక్ టన్నుల యూరియా, 14వేల మెట్రిక్ టన్నుల డీఏపీ, 50వేలమెట్రిక్



టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అవసర మవుతాయని అంచనా ఉంది. 2లక్షలమేర పత్తి విత్తన ప్యాకెట్లు, సోయా విత్తనాలు 20వేల బ్యాగులు, ఇతర విత్తనాలు అవసరమవుతాయని అంచనా. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో గల సుమారు 200విత్తన డీలర్లు రైతులకు ప్రతీఏటా విత్తనాలు, ఎరువులు మార్కెట్లో విక్రయిస్తారు.

సబ్సిడీపై అందించే విత్తనాలను ప్రభుత్వం సరఫరా చేస్తోంది. జిల్లాలో ఉన్న విత్తన డీలర్లకు అధికారులు కొత్తగా ఆన్‌లైన్ విధానంపై ప్రత్యేక శిక్షణఇచ్చారు. ప్రతీ నెల5వ తేదీన మండల వ్యవసాయశాఖ అధికారులు దుకా ణాలను తనిఖీ చేయాల్సి ఉంటుంది. ఏ కంపెనీ నుంచి ఏ విత్తనాలు కొనుగోలు చేశారు. రైతులకు అమ్మిన విత్తనాల రశీదులు రైతులకు ఇచ్చారా? లేదా? ఏ కంపెనీ సర ఫరా చేసింది. ప్రామాణిక పత్రం వంటివి ఆన్‌లైన్‌లో నమోదు చేసిన అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తారు. నిబంధనలు పాటించని డీలర్లపై వెంటనే తగు చర్యలు తీసుకోవడమే కాకుండా లైసెన్స్ కూడా రద్దు చేయనున్నారు.

# దళితుల సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**- అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం**



ఇటిక్యాల : దళితుల సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం అన్నారు. చిన్న తరహా వ్యాపారాల కోసం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన చెక్కులను అలంపూర్ చౌరస్తాలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందించారు. 39 మంది లబ్ధిదారులకు, ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున మం జూరయ్యాయి. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఏడీఈ రమేష్‌బాబు పాల్గొన్నారు. ఇటిక్యాల మండలం, ధర్మవరం గ్రామానికి చెందిన సుదర్శన్‌కు మెరుగైన చికిత్స కోసం సీఎం సహాయనిధి నుంచి 2.50 లక్షలు మంజూరయ్యాయి. అలంపూర్ చౌరస్తాలోని క్యాంపు కార్యా లయంలో ఎమ్మె ల్యే అబ్రహాం దీనికి సంబంధించిన చెక్కు, ఎల్‌వోసీలను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. వల్లూరు గ్రామానికి చెందిన యోగానంద కొన్ని నెలల క్రితం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెం దాడు. ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులు సీఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకోగా, రూ.2.40 లక్షలు మంజూరయ్యాయి. దీనికి సంబంధించిన చెక్కునుఅలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం గ్రామానికి వెళ్లి, బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గిడ్డారెడ్డి పాల్గొన్నారు. అలంపూర్ మండలంలోని లింగనవాయి గ్రామ సర్పంచు మనోజ్‌కుమార్ అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆస్పత్రి ఖర్చుల కోసం బాధిత కుటుంబ సభ్యులు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మూడు లక్షల రూపాయలు మంజూరయ్యాయి. దీనికి సంబంధించిన చెక్కును అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. అయిజ మండలం, తూముకుంట గ్రామానికి చెందిన మధుసూదన్‌రెడ్డి ఆనారోగ్యంతో బాధపడుతూ కర్నూల్ నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అబ్రహాం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు. సీఎం సహాయనిధి ద్వారా ఆదుకుంటామని బాధితుడికి భరోసా ఇచ్చారు.

## ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి: బీజేపీ



మెదక్ : అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరానికి రూ.20 వేల చొప్పున పరిహారం అందించాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు పరిహారం ఇవ్వకపోతే పోరాటంతప్పదని హెచ్చరించారు. అనంతరం అదనపు కలెక్టర్ రమేషకు వినతిపత్రాన్ని అందజేశారు. నిరసన కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందు జనార్దన్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మధు, ప్రధాన కార్యదర్శి విజయ్, పట్టణ అధ్యక్షుడు ప్రసాద్, జిల్లా నాయకులు నందారెడ్డి, నాగరాజు, సత్యనారాయణ, ఎంఎల్ఎన్‌రెడ్డి, నిజాంపేట, మండలాల అధ్యక్షులు చంద్రశేఖర్, ప్రభాకర్, నాయకులు శివ పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి




రాయపోల్: పెండింగ్‌లో ఉన్న పనులన్నింటిని వెంటనే పూర్తి చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన దౌల్తాబాద్ మండలం తిర్మలా పూర్‌లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్థానిక హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. గ్రామంలో నెలకొన్న విద్యుత్‌సమస్యపై సంబంధిత అధికారులతో మాట్లాడారు.

## ఆరుగాలం చేత.. పశువులకు మేత

ముదిగొండ : ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయానికి వడగళ్ల వాన రైతులకు కడగండ్లను మిగిల్చింది. ధాన్యం నేలరాలి వరిగడ్డే మిగలడంతో ఆరుగాలం కష్టపడిన రైతు ఆశలు నీటిపాలయ్యాయి. చేతికొచ్చిన పంట నేలపాలవడంతో ఆ పంటను కోయకుండానే పశువులకు వదిలేస్తున్నారు ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలోని పలువురు రైతులు. ముదిగొండ మండలంలో 12,958ఎకరాల్లో యాసంగి వరి సాగవగా..

పంట చేతికొచ్చే దశలో అకాల వర్షాలు, వడగండ్ల వానకు సుమారు 2,900ఎకరాల్లో పంట నష్టం జరిగింది. వరకు మిగిలేవని, కానీ ఇటీవల పడిన వడగళ్లవానతో పూర్తిగా నష్టం వాటిల్లిందని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఇప్పటికే ఎకరాకు రూ.60వేలు పెట్టుబడి పెట్టి ఎన్నో ఆశలతో ఉన్న తమకు ఈ వడగండ్ల వాన నష్టాన్ని మిగిల్చిం దని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. మూడెకరా ల్లో వరిపంట వేశా. ఎకరానికి రూ.30వేలు పెట్టుబడి అయింది.

# ‘గులాబీ’ ఆశావహుల్లో గుబులు

## కేసీఆర్ హెచ్చరికలతో అభ్యర్థిత్వాలు దక్కేదెందరికో..?

ఖమ్మం : ‘మీ అవినీతి చిట్టానా దగ్గరుంది. సరిగా పనిచేయని వారి తోక కత్తిరిస్తా. సమన్వయంతో ముందుకు పోవాలి. సర్వేల ఆధారంగానే టికెట్లు ఉంటాయి’ అని తమ బాస్, సీఎం కేసీఆర్ చేసిన హెచ్చరికలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బీఆర్ఎస్ ఆశావహుల్లో గుబులురేపుతోంది. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన పార్టీ ప్రజాప్రతినిధుల సమావేశంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగుల్లో కొందరికి టికెట్ల కోత తప్పదన్నట్టు కేసీఆర్ సూచనప్రాయంగా చెప్పారు. పనితీరు, విశ్వసనీయత, ప్రజల్లో ఉన్న సానుకూలత, వ్యతిరేకత తదితర అంశాలపై పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించిన తర్వాతే గెలుపు గుర్రాలకు అభ్యర్థిత్వాలు ఇస్తామన్న సంకేతాలిచ్చారు. అయితే ఉమ్మడి జిల్లాలోని పది అసెంబ్లీ నియోజకవర్గాల్లో పస్తుతం బీఆర్ఎస్ ఖాతాలో ఎనిమిది ఉన్నాయి. వాస్తవానికి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క ఖమ్మంనుంచి మాత్రమే పువ్వాడ అజయుకుమార్ పార్టీతరపున గెలవగా.. ఆతర్వాత కాంగ్రెస్, టీడీపీ నుంచి గెలిచిన రేగా కాంతారావు, వనమా వెంకటేశ్వరరావు, బానోతు హరిప్రియ, కందాల ఉపేందర్‌రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య, మెచ్చా నాగేశ్వరరావుతో పాటు వైరాలో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన రాములునాయక్ బీఆర్ఎస్ గూటికి చేరారు. ఈ నేపథ్యంలో అటు మాజీ ఎమ్మెల్యేలు, ఇటు వలసవచ్చిన ఎమ్మెల్యేలకు మధ్య విబేధాలు మొదలయ్యాయి. ఆ ఎన్నికల్లో ఓటమిపాలైనా.. వచ్చే ఎన్నికల్లోనైనా తమకు టికెట్లు దక్కుతాయని మాజీ ఎమ్మెల్యేలు భావించారు. కానీ ఇతర పార్టీల్లో గెలిచిన వారు తమ పార్టీలో చేరడంతో మాజీలంతా నిర్వేదానికి గురయ్యారు. ఈ క్రమంలో సిట్టింగులకే అభ్యర్థిత్వాలు అంటూ పలుమార్లు సీఎం కేసీఆర్ ప్రకటనలు చేయడంతో మాజీ ఎమ్మెల్యేలు కొందరు తమదారి తాము వెతుకున్నారు. దీంతో కొన్ని నియోజకవర్గాల్లో మాజీలు, ప్రస్తుత ఎమ్మెల్యేల మధ్య వార్ తప్పింది. ఇదిలా ఉంటే ఈ సారి సర్వేల ఆధారంగానే టికెట్లు ఉంటాయన్న కేసీఆర్ మాటలతో ఆశావహులు ఆందోళన చెందుతున్నారు. పలు సంక్షేమ పథకాలు, కార్యక్రమాల అమలు విషయంలో పలువురు ఎమ్మెల్యేలపై అవినీతి ఆరోపణలు లేకపోయినా.. కొందరి అనుచరుల కారణంగా పరోక్షంగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దళితబంధు విషయంలో కొందరు ఎమ్మెల్యేల అనుచరులు సిఫార్సులు చేసి భారీగానే కమీషన్లు గుంజారన్న ఆరోపణలున్నాయి. అలాగే గోదావరి, కృష్ణా, మున్నేరు నుంచి ఇసుక అక్రమ తరలింపు, కమీషన్లలో పలువురి ప్రజాప్రతినిధుల హస్తం ఉందన్న విమర్శలున్నాయి. ఇసుకదందాపై ఇప్పటికే సీఎం కేసీఆర్‌కు ఫిర్యాదులు కూడా వెళ్లాయని సమాచారం. కొందరి ఇసుక దందా వల్ల రాష్ట్ర ప్రభుత్వ మినరల్‌డెవలప్‌మెంట్ ఆదాయానికి గండిపడుతోంది. ఇక కాంగ్రెస్‌నుంచి బీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై ప్రజల నుంచి కూడా వ్యతిరేకత ఉన్నా.. అది బహిర్గతం కావడంలేదు. వారి విషయంలో ఎన్నికల సమయానికి ఏదైనా జరగొచ్చన్న చర్చ జరుగుతోంది. తమ పార్టీలో గెలిచి ఫిరాయించిన వారిని ఈ సారి ఓడించాలన్న కసితో కాంగ్రెస్ కేడర్ ఉండగా.. వారికి బీఆర్ఎస్‌లోని అసంతృప్త వాదులు జతయ్యే అవకాశాలున్నాయి. అయితే పినపాకలో బీఆర్ఎస్ టికెట్ ఆశించిన పాయం వెంకటేశ్వర్లు, ఇల్లెందులో జడ్పీచైర్మన కోరంకనకయ్య మాజీ ఎంపీ పొంగులేటితో కొనసాగుతుండగా.. వారు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. దీంతో పినపాక, ఇల్లెందు నియోజకవర్గాల




ఎమ్మెల్యేలకు మార్గం సుగమమైంది. అశ్వారావుపేటలో మెచ్చా నాగేశ్వరరావు టీడీపీనుంచి బీఆర్ఎస్‌లో చేరగా అక్కడ టికెట్ ఆశించిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు కాంగ్రెస్‌లో చేరారు. దాంతో టికెట్ విషయంలో పోటీతప్పినా ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా కొందరు పావులు కదిపి టికెట్ దక్కించుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇక్కడ టికెట్ ఆవించిన మరోనాయకుడు జారె ఆదినారాయణ పొంగులేటి కి మద్దతుగా బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పారు. గత ఎన్నికల్లో సత్తుపల్లి నుంచి పోటీచేసి ఓడిన ఎస్సీ కార్పొరేషన మాజీ చైర్మన పిడమర్తి రవి బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి పొంగులేటి శిబిరంలో చేరడంతో సిట్టింగ్ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు ఉపశమనం లభించింది. కొత్తగూడెంలో కాంగ్రెస్‌నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వనమా వెంకటేశ్వరరావుకు మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు నుంచి పోటీ కనిపిస్తోంది. మరోవైపు పొత్తులో భా గంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పోటీకి సిద్ధమవడంతో వనమా తన సీటును దక్కిం చుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. వైరాలో ఎమ్మెల్యే రాములునాయక్‌కు వ్యతిరేకంగా మాజీ ఎమ్మెల్యేలు బానోతు మదనలాల్, చంద్రావతి తమ కార్యక్రమాలు చేసుకుంటూ పోతున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**